మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 196 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag. Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad.



## మరోమారు కోవిడ్ పంజా



### కొత్త వేరియంట్ గుర్తింపు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కలవర పెట్టిందో అందరికి తెలిసిందే. ఆ తరవాత ఇప్పుడు మంకీ పాక్స్ కూడా కలవర పెడుతోంది. ఈ క్రమంలో కోవడి కొత్త వేరియంట్ మిగతా 2లో..




## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరిస్తాం

### ఎక్స్ వేదికగా ఓటర్లకు రాహుల్ వినతి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఇండియా బ్లాక్‌కి ఓటు వేస్తే.. మీరు వేసే ఓటు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. బుధవారం మిగతా 2లో..

## చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం




- ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
- మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సిఎం రేవంత్

హైదరాబాద్, (ప్రజా మంటలు): కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో..



## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

### రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం

### రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను

## గ్రామీణ యువకుల శిక్షణ పేర కోట్ల రూపాయల నిదుల దుర్వినియోగం

### కేంద్రం రద్దు చేసిన పథకం పని లేక కొనసాగుతున్న ఉద్యోగులు

### చేష్టలుడిగి చూస్తున్న ప్రభుత్వం - పాత బిల్లుల పేరిట కోట్ల నిదుల దండుకోలు

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) : శిక్షణా సంస్థలదే రాజ్యంగా, తెలంగాణలోని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని ఎంపాయ్మెంట్ జనరేషన్ మరియు మార్కెటింగ్ మిషన్ (ఈ.జి.&ఎం.ఎం) లో దీన దయాల ఉపాధ్యాయ్ గ్రామీణ కౌశల్ యోజన (డి.డి.యు. జి.కె.వి) ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన మిగతా 3లో..

S E R P

## కువైట్ లో జగిత్యాల వాసి మృతి

జగిత్యాల సెప్టెంబర్ 18 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ కటికెవాడకు చెందిన కొత్తకొండ సాయి కృష్ణ గౌడ్ (37) జీవన్ ఉపాధి కోసం కువైట్ వెళ్ళాడు. 2 రోజుల క్రితం డ్యూటీ చేసుకొని రూం కి వచ్చి నిద్రిస్తుండగా హార్ట్ స్ట్రోక్ వచ్చి చనిపోయాడు. మృతదేహాన్ని బుధవారం ఇంటికి తీసుకొచ్చారు. మృతినికి భార్య, కొడుకు (8) పాప (6 ) ఉన్నారు. భార్య పిల్లల రోదన చూసి స్థానికులు కన్నీటి పర్యంతులయ్యారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన కొత్తకొండ సాయి కృష్ణ గౌడ్ (37) గత 10 సంవత్సరాలుగా కుటుంబ పోషణ నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి పని చేసుకునేవాడు. ఈమధ్య ఇండియాకు వచ్చి తీర్థయాత్రలకు మిగతా 2లో..






## ఒక్కనెలలోనే 48 మంది చిన్నారులు.. 14 మంది తల్లులు..

- గాంధీలో చనిపోయారంటూ ఎక్స్ లో మెసెజ్ వైరల్..
- స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్




సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజామంటలు) : గాంధీ ఆసుపత్రిలో ఒక్క ఆగస్ట్ నెలలోనే 48 మంది పసికందులు, 14 మంది తల్లులు చనిపోయారని, దీనికి కారణం ప్రభుత్వం, వైద్యుల నిర్లక్ష్యమే అని అంటూ ఎక్స్ (ట్విట్టర్)లో తెలుగు స్క్రయిబ్ అక్కౌంట్ లో బుధవారం ఓ మెసెజ్ తెగ వైరలైంది. గాంధీలో ట్రీట్మెంట్ తీసుకుంటూ చనిపోయిన వారి పేర్లు, ఊర్లు, తేదీ, సమయాలతో సహా మెసెజ్ లో వివరంగా ఉండటంతో సర్వత్రా ఈ విషయమై చర్చ సాగింది. ఈ విషయమం గత 15 రోజులుగా బయటకి పొక్కకుండా తెలంగాణ ప్రభుత్వం దాస్తోందని, ఇదిగో సదరు డేటా అంటూ ఎక్స్ లో తెలుగు స్క్రైబ్ నిర్వాహకులు పెట్టారు. గత సర్కార్ ఇచ్చిన గర్భిణీ స్త్రీల పౌష్టికాహారం న్యూ ట్రిషన్ కిట్లు, మిగతా 2లో..

## నల్లగొండ బిఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

- అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, (ప్రజా మంటలు): అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. మిగతా 2లో..





### పొలిట్రిక్స్

ఇరుపక్షాల నడుమ
రగులుతున్న వార్,
మింగలేక, కక్కలేక
మితిమీరిన జోర్ !

తగదు మిడిసిపాటు
తో గద్దెపైన విన్యాసం,
పనిచేస్తే అన్నాయ్
పబ్లిక్లో దక్కు రాజసం !

- న్యాలకంటి నారాయణ
9346200066

## ప్రజా నాడి







## గాంధీ గర్భిణీ, శిశు మరణాలపై కేటీఆర్ వెర్సస్ రాజనర్సింహా

### - ఎక్స్ లో డైలాగ్ వార్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజామంటలు) : గాంధీఆస్పత్రిలో గర్భిణీ, శిశు మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ హెల్త్ మినిస్టర్ మంత్రి దామోదర రాజనర్సింహాల మధ్య ఎక్స్ (ట్విట్టర్) వేదికగా డైలాగ్ వార్ జరిగింది. 48 మంది పసిగుడ్డులు, 14 మంది బాలింత తల్లులు.. ఊహించుకుంటేనే ఒళ్లు జలధరిస్తోంది.. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా ? వ్యవస్థలు పనిచేస్తున్నాయా ? అని కేటీఆర్ ట్విట్టర్‌లో ప్రశ్నిస్తే, ప్రభుత్వ దవఖానాలను నాశనం చేసే కుట్రలు మానుకో కేటీఆర్.. అంటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఘాటుగా సమాధానం ఇచ్చారు.

**పసిబిడ్డల ప్రాణాలకు విలువ లేదా, తల్లుల గర్భశోకానికి జవాబు ఉండదా... కేటీఆర్**

ఎంతో మందికి ప్రాణం పోసిన గాంధీఆస్పత్రిలో ఇంత విషాదం ఎవరి పాపం? పసిబిడ్డల ప్రాణాలకు విలువ లేదా, తల్లుల గర్భశోకానికి జవాబు ఉండదా, తప్పు చేయకపోతే సర్కార్ ఈ లెక్కలను ఎందుకు దాస్తోంది, ఆ తల్లీబిడ్డల ఉసురు మీకు తగలదా, గాంధీలోనే ఇన్ని మరణాలుంటే రాష్ట్రంలోని పరిస్థితి ఊహించుకుంటే భయంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు,






డెలివరీ అయితే కేసీఆర్ కిట్, సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇస్తు తల్లిబిడ్డలను ఇంటివద్దకు దిగబెట్టి వచ్చేలా కేసీఆర్ వ్యవస్థలను తయారుచేశారు, అది ఓ పాలకుడిగా ప్రజల బాధ్యత తీసుకోవడం, మరి మన చీఫ్ మినిస్టర్

మొదటి పేజీ తరువాయి

# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి.చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలులేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. ఓ÷ూఓఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎంఎస్ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఎ÷-లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

జమ్మూకాశ్మీర్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓటర్లను ఉద్దేశించి పోస్టు చేశారు. 'దేశ చరిత్రలో తొలిసారి జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాను తొలగించి.. దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ఇది మీ అందరి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే. ఇది జమ్మూకాశ్మీర్‌ను అవమానించడమే' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. సందర్భంగా 'మీ ప్రతి ఓటు ఇండియా బ్లాక్‌కు వేస్తే.. అది మీ హక్కులను పునరుద్ధరిస్తుంది. ఉపాధి అవకాశాల్ని కల్పిస్తుంది. మహిళలను బలపరుస్తుంది. స్త్రీలను చీకటి యుగం నుండి బయటకు తెస్తుంది. జమ్మూకాశ్మీర్‌ని మళ్లీ సుసంపన్నం చేస్తుంది. అందుకే ఈరోజు ఇళ్లనుంచి బయటకు వచ్చి మీ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోండి. 'ఇండియా'కు ఓటు వేయండి' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మ్మూకాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన ఇక్కడ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), పాంథరిన్ పార్టీ కలిసి పోటీ చేస్తున్నాయి. ఇక పిడిపి, బిజెపి, ఇతర పార్టీలు ఎన్నికల్లో తలపడనున్నాయి.

## మరోమారు కోవిడ్ పంజా

మళ్లీ విజృంభిస్తోందన్న వార్త భయపెడుతోంది. కొవిడ్-19కు సంబంధించిన కొత్త వేరియంట్ ఎక్స్ఈసీ రూపంలో ఇప్పటికే యూరప్‌లో అంటు వ్యాధిలా విస్తరిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఈ ఎక్స్ఈసీ వేరియంట్‌ను తొలి సారి యూరప్‌లో గుర్తించారని తెలిపారు. అనంతరం ఈ వేరియంట్ యూకే, యూఎస్, డెన్మార్క్‌తోపాటు ఇతర దేశాలకు సైతం విస్తరించిందని పేర్కొన్నారు. ఇది రెండు ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ నుంచి ఎక్స్ఈసీ హైబ్రిడ్ రకంగా అవిర్భవించిందని వివరించారు. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో దీనిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ లేదా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. తద్వారా ఆసుపత్రిలో చేరడం కానీ, అనారోగ్యం బారిన పడడం కాని ఉండదని చెప్పారు. ఇప్పటికే 27 దేశాల నుంచి 500 శాంపిల్స్ సేకరించగా.. ఆ నమూనాల్లో ఎక్స్ఈసీ వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించారు. డెన్మార్క్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్‌లలో ఈ ఎక్స్ఈసీ బలంగా పెరుగుతుందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం, గొంతు మంట, దగ్గు, వాసన తెలియక పోవడం, ఆకలి లేకపోవడం, ఒంటి నొప్పులు ద్వారా కొత్త రకం కోవిడ్ ఎక్స్ఈసీ లక్షణాలను గుర్తించ వచ్చన్నారు.

## గాంధీ గర్భిణీ, శిశు మరణాలపై కేటీఆర్ వెర్సస్ రాజనర్సింహా



ఏం చేస్తున్నారో.. పాలన గాలికి వదిలి, ప్రచార ఆర్భాటాలు, విగ్రహ రాజకీయాలు చేస్తే ఇలాగే ఉంటుందని విమర్శించారు. గాంధీఆస్పత్రి ఫొటోతోపాటు గర్భిణీలు, శిశువుల మరణాల జాబితాను పోస్ట్ చేసి, తక్షణమే తెలంగాణ సీఎస్ స్పందించి ఇన్వెస్టిగేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఖబద్దార్ కేటీఆర్ ... వైద్యమంత్రి దామోదర రాజనర్సింహా

కార్పోరేట్ ఆస్పత్రులకు కొమ్ముకాస్తు, గరీబోళ్ల వైద్యం చేయించుకునే ప్రభుత్వ ఆస్పత్రులను నాశనం చేస్తు, ప్రభుత్వ వైద్యం, వైద్యులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఖబద్దార్ కేటీఆర్ అంటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ట్విట్టర్‌లో ఘాటుగా స్పందించారు. గాంధీ ఆస్పత్రిపై బురదజల్లి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోధైర్యం దెబ్బతీయడం బాధాకరమన్నారు. గాంధీ వంటి ఆస్పత్రులకు అత్యంత విషమంగా ఉన్న రోగులు చివరి నిమిషంలో వస్తారు, వారిని బ్రతికించేందుకు వైద్యులు ఎంతో కష్టపడతారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో కొన్ని మరణాలు సంబవిస్తాయి. కాంగ్రెస్ వచ్చాకే మరణాలు జరిగాయంటు నంబర్లను భూతద్దంలో చూపెట్టే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్ అజ్ఞానం, కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాసే సహజగుణానికి ఆయన మాటలు అద్దం పడుతున్నాయన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేసేందుకు యత్నిస్తే ప్రజలే సరైనరీతిలో బుద్ధి చెబుతారని, గాంధీ దవఖానాకు వచ్చేది దొరజనం కాదు, నా జనం.. నేను కూడా గాంధీఆస్పత్రిలోనే పుట్టాను, నా జనాల బాగోగులు చూసుకునే బాధ్యత నాదే, బీఆర్ఎస్ కుట్రలను నమ్మి భయపడకండి, ప్రభుత్వ ఆస్పత్రులకు ధైర్యంగా వచ్చి వైద్యసేవలు పొందండి, బీఆర్ఎస్ నాశనం చేసిన వైద్యవ్యవస్థను గాడిన పెడుతున్నామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహా ఘాటుగా స్పందించారు.

### ఒక్కనెలలోనే 48 మంది చిన్నారులు..14 మంది తల్లులు..

- గాంధీలో చనిపోయారంటూ ఎక్స్ లో మెసెజ్ వైరల్..
- స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్



పిల్లలకు ఇచ్చే కేసీఆర్ కిట్లను పంపిణీ ఆపివేయడం వలనే ఈ మృత్యువాతలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఇటీవల బదిలీల పేర సీనియర్ వైద్యులను జిల్లాలకు పంపించి, ఇక్కడ అనుభవం లేని డాక్టర్లతో సర్జరీలు చేయిస్తుండటం మరణాలకు ఒక కారణమన్నారు.ఒక్క గాంధీలోనే మరణాల సంఖ్య ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా సర్కార్ దవఖానల్లో పరిస్థితి ఎలా ఉందో అని వాపోయారు. దీంతో పాటు వారు గాంధీలోని పలు అంశాలు, నిర్ణయాలు, వాస్తవ పరిస్థితులపై ఆ మెసెజ్ లో పేర్కొన్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారిని అడగ్గా, ఆమె స్పందించారు.

ఆమె మాటాల్లోనే... కొందరు అనేక ఆరోపణలు చేశారు. ఇదంతా ఒక హైప్ క్రియట్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో గత కొన్నేండ్లుగా పరిస్థితి ఇలానే ఉంది. ఇది సాదారణం. అన్ని ఆసుపత్రుల్లో ఉండేదే ఇది. ఇక్కడ అబ్ నార్మల్ కాదు. పసిపిల్లలు గత నెలలో 48 మంది కాదు 32 మంది చనిపోయారు. గత ఐదేండ్ల మరణాల రేటుతో పోల్చితే కొద్దిగా హెచ్చు, తగ్గులు ఉండటం సహజం. గైనిక్ డిపార్ట్మెంట్ హెచ్ఓడీగా అనుభవజ్ఞులైన, సీనియర్ వైద్య నిపుణులు డా.రాధా ఉన్నారు. మందుల కొరత లేదు. అవసరమైన మందులు కొనుగోలు చేయడానికి, సిబ్బందిని నియమించుకోవడానికి మాకు ప్రభుత్వం నుంచి అనుమతులున్నాయి. సెక్యూరిటీ విషయంలో కొన్ని లోటుపాట్లుఉన్నాయి. వాటిని త్వరలోనే అధిగమిస్తాం. ఇంకా ఆమె ఇలా అన్నారు – గాంధీకి ఉన్న ప్రతిష్టకు మసకను అంటగట్టవద్దని విజ్ఞప్తి. గాంధీకి లాస్ట్ మినిట్ లో చాలా సీరియస్ రెఫరల్ కేసులు వస్తుంటాయి. అందులో కొన్ని బ్రాట్ డెడ్ కూడ ఉంటున్నాయి. ఇందులో వైద్యుల నిర్లక్ష్యం ఏమీ లేదు. అనుభవజ్ఞులైన డాక్టర్లు, అన్ని వసతులతో ఆపరేషన్ల థియేటర్లు ఉన్నాయి. ప్రత్యేకంగా మాతా, శిశువుల వైద్యం కోసం ప్రత్యేకంగా ఎంసీహెచ్ బిల్డింగ్ కూడ ఉంది. సరిపోయేన్ని బెడ్లు కూడ ఉన్నాయి. ఇక తల్లులకు, చిన్నారులకు ఇచ్చే ప్రభుత్వ కిట్లు ఇప్పటికి ఇస్తున్నాం. పేర్లు మాత్రమే మారాయి. రిటైర్డ్ అయిన ఆఫీస్ సూపరింటెండెంట్ రామయ్యకు ఆయనకు ఉన్న అనుభవం దృష్ట్యా లీగల్ తదితర అంశాల నిర్వహణకు సంబందించిన ఔట్ సోర్సింగ్ లో తాత్కలిక ఉద్యోగ బాధ్యతలు ఇచ్చాం. ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ గా డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సునీల్ చూస్తున్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి 4నెలలుగా జీతాలు రావడం లేదన్నది వాస్తవమే. దీనిపై కాంట్రాక్టర్లను వివరణ కోరాం. వీరిపై ఒత్తిడి తెచ్చి త్వరలోనే జీతాలు ఇప్పిస్తాం. అసలు ఫెర్టిలిటీ సెంటర్ ఇప్పటి వరకు ఓపెన్ కాలేదు. త్వరలోనే అన్ని సౌకర్యాలు, నిపుణులైన డాక్టర్లతో ప్రారంభిస్తాం. గాంధీలో 15 ఏండ్ల నుంచి పనిచేస్తున్న డీఈవో (డేటా ఎంట్రీ ఆపరేటర్ ) లను తొలగించడం లేదు. వారిని ఏదేని విభాగంలో అడ్జస్ట్ చేస్తామనీ అన్నారు.

## కువైట్ లో జగిత్యాల వాసి మృతి



వెళ్లి మొక్కులు చెల్లించుకుని గత నెల రోజులకు క్రితమే తిరిగి మళ్లీ గల్ఫ్ కు వెళ్లాడు. అకస్మాత్తుగా సాయి కృష్ణ మృతి చెందాడని తన స్నేహితుల ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. గత నెల రోజుల క్రితం ఇండియాలో కుటుంబ సభ్యులతో స్నేహితులతో కలిసి సంతోషంగా ఉన్న సాయి కృష్ణ మరణ వార్త విని కుటుంబ సభ్యులు తట్టుకోలేక పోయారు. సాయి కృష్ణ గుండె పోటుతో మరణించాడని తెలిపారు. తాను తిరుగు వెళ్లే సమయంలో ఈసారి వెళ్లేది చివరి సారి అని చెప్పి తిరిగి వచ్చాక తను సంపాదించిన డబ్బులతో మంచి వ్యాపారం పెట్టుకొని భార్య పిల్లలను సంతోషంగా చూసుకోవాలనే ఆశ నిరాశే అయింది.. రెండు రోజుల తర్వాత ఈరోజు వచ్చిన అతని మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా బోధించారు. స్థానికులు సైతం కంటతడి పెట్టారు మృదు స్వభావి అయిన సాయి కృష్ణ అందరితో కలిసి మెలిసి కుటుంబ సభ్యుల వలె ఆప్యాయంగా పలకరించే వ్యక్తి అందరికీ అని అతడు దూరం కావడం కలిచివేసింది అని భావిస్తున్నారు. అతడి మృతదేహం ఈరోజు రావడంతో అంత్యక్రియలు నిర్వహించారు. అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుకున్నారు.

## నల్లగొండ బిఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు పిటిషనర్‌ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు గత నెల తాత్కాలికంగా బ్రేకపడింది. ఆగస్టు 11లోగా పార్టీ ఆఫీస్ కూల్చివేయాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు డెడ్‌లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులు అవుతున్నా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై అధికారుల నుంచి ఎలాంటి కదలిక లేదు. పార్టీ ఆఫీస్?ను టచ్?చేస్తే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్?రెడ్డి సైతం హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పార్టీ ఆఫీస్ వివాదం పెద్ద రాజకీయ దుమారం రేపింది.పార్టీ బిల్డింగ్‌కు మున్సిపల్‌పర్మిషన్ లేదని, దాన్ని కూల్చేయాలని డీటీసీపీ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అధికారులు కూడా టెన్షన్ పడ్డారు. చివరకు బీఆర్ఎస్ నాయకత్వం హైకోర్టును ఆశ్రయించింది. రెగ్యులరైజేషన్ పర్మిషన్ లేనందున దీనికి ప్రత్యామ్నాయం మార్గం చూపాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ ముసాక్ అహ్మద్ అప్పట్లో?తెలిపారు. దీంతో అప్పటికి పార్టీ ఆఫీస్ కూల్చివేత ఆగిపోయింది.


## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే



కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్య్ర దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

## స్వచ్ఛతా హీ సేవ పై విద్యార్థుల మానవహారం

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 18 (ప్రజామంటలు): సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హీ సేవా లో భాగంగా మండల పరిధిలోని వర్ష కొండ, కోమటి కొండాపూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహ కూడలి వద్ద విద్యార్థులచే మానవ హారం నిర్వహించి,స్వచ్ఛత పై పలు నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతా హీ సేవా-2024ను "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా -2024 థీమ్ గా ప్రకటించిందని, ఈ సందర్భంగా ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ సంచుల వాడకం గురించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ చిన్న వెంకటి, గ్రామ పంచాయతీ కార్యదర్శి దౌడ ప్రవీణ్ కుమార్, కారోబార్ సుమంత్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బక్కూరి రాధిక ఉపాధ్యాయులు రాజేష్, విశాల్, కుమారస్వామి అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వివోలు, గ్రామ పంచాయతీ సిబ్బంది రవికుమార్ మదన్ పాల్గొన్నారు.





## గ్రామీణ యువకుల శిక్షణ పేర

# కోట్ల రూపాయల నిదుల దుర్వినియోగం




కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినట్లు పలువురు లబ్దిదారులు, అందులో పనిచేస్తున్న ఉద్యోగులు చెవులు కోరుక్కొనటున్నారు. దీనదాయల్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌశల్ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సస్పెండ్ చేసినప్పటికీ, సంస్థ పరిపాలనాధికారి చెప్పిందే వేదంగా, శిక్షణా సంస్థల కనుసన్నల్లో ఈ మిషన్ ను ఇతర సంస్థలో విలీనం చేయకుండా హైదరాబాద కేంద్రంగా ప్రభుత్వ నిధులను దుర్వినియవ్వగమ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వివిధ సామాజిక మాధ్యమాలలో, టీవీలలో ఈ సంస్థ నిర్వాకం గురించి వార్తలు వచ్చినా, ప్రభుత్వంలోని పెద్దలు కానీ, మంత్రి కానీ పట్టించుకొక పోవడం పట్ల ఉద్యోగులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని, 33 జిల్లాలో 64 మంది కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ మిషన్ కింద పని చేస్తుంటే, కేవలం హైదరాబాద్ లోని హెడ్ ఆఫీస్ నందు 30 మందికి పైగా ఉద్యోగులు ఎలాంటి పని లేకుండా జీతాలు తీసుకొంటున్నారంటేనే సంస్థ పని తీరు అర్థం అవుతుంది. అసలు ఈ హెడ్ ఆఫీస్ నందు ఉన్న వారి విధులు ఏమిటో, ఏమి చేస్తున్నారో ఎవరికీ తెలియదు. ఈ సంస్థలోని ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలనే ప్రతిపాదనలు నెలల తరబడిగా ఆఫీస్ లో ఉన్నతాధికారి టేబుల్ పై ఉందట. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు %బబ%ద్యోగులకు సంబందించిన జితభత్యాల విషయంలో, ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు అధికారితో నోట్ పైలు పెట్టుకొని ఆమోదించుకోవడం. లక్షల్లో జీతాలు, ఇతర అలవెన్సులు పెంచుకోవడం జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే ఒక కాంగ్రెస్ నాయకుని అండతో గతకాలంలో ప్రైవేట్ శిక్షణా సంస్థలకు అప్పటి ప్రభుత్వం చెల్లించని దాదాపు 38 కోట్ల నిధులు మంజూరీ చేయాలని కోరుతూ మంత్రి సీతక్కను కలిసినట్లు ప్రచారం జరిగినది.

గతంలో ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మరియు మార్కెటింగ్ మిషన్ అనే సంస్థ సర్ప –ఐ కె పి లో భాగంగా %బ%నదేది. తర్వాత %జజ%ఈటీ కార్యకలాపాలు చాలా పెద్ద ఎత్తున నిర్వహిస్తుండటం కారణంగా దీనికై ప్రత్యేకంగా ఒక ఐ ఏ ఎస్ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆధీనంలో కొనసాగిస్తూ వచ్చారు. తర్వాత ఇంచార్జ్ ఈడీల ద్వారా సంస్థ కొనసాగిస్తున్నారు.

2000 నుండి స్వయం సహాయక గ్రూప్ కుటుంబాలలోని నిరుద్యోగ యువతకు మరియు గ్రామీణ నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, జాబ్ మేళాలను నిర్వహించి వివిధ రంగాలలో ఉపాధిని కల్పించే విధంగా ఈసంస్థ ఏర్పాటు చేశారు. కాని ప్రస్తుతం ఈ సంస్థ అనేక శిక్షణ సంస్థలు రాష్ట్రంలోనిర్వీర్యం అయిపోయి, కేంద్రం నిదుల విడుదల ఆపివేయగా, అసలు తూతూ మంత్రంగా ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

జిల్లాలో ఏ సంస్థ కార్యకలాపాలు అసలు జరుగడంలేదు. జిల్లాలో ఉన్నకాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్, ఉద్యోగులు గ్రామీణాభివృద్ధి సంస్థ వారు అప్పుజెప్పిన అన్ని పనులు చేస్తున్నారు. కొందరు డిప్యుటేషన్ మీద వెళ్లారు. కాని హైదరాబాద్ లోహెడ్ ఆఫీస్ నందు ఉన్న 30 మందికి పైగా ఎంప్లాయ్ లు ఏమి పనిలేకుండా లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఉన్నారు. అసలు హెడ్ ఆఫీస్ సిబ్బంది చేస్తున్న పని ఏమిటో ఎవరికీ తెలియదు.

జిల్లాలో పనిచేస్తున్న అందరూ ఎంప్లాయిస్ కి ఉద్యోగ భద్రత, పే స్కేల్, ఇతర అలవెన్సులు ఇవ్వమని ఎన్ని దరఖాస్తులు ఇచ్చినా కూడా, హెడ్ ఆఫీస్ నందు ఉన్న ఉద్యోగులు మరియు అధికారులు అసలు పట్టించుకోలేదని, హెడ్ ఆఫీస్ నందు ఉన్న వారు ఎక్కువ జీతాలు తీసుకుంటూ, వాటికి అదనంగా అలవేన్సుల పేరుతొ లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని, దీనితో చేసి, జిల్లాలో పని చేసే వారు నష్టపోతున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

ఈ సంస్థను ఇతర సంస్థలో విలీనం చేయాలనే ప్రతిపాదన కొన్ని నెలలుగా సంస్థ ప్రధాన కార్యాలయ అధికారి టేబుల్ పై ఉన్నా, కొంత మంది సిబ్బంది వారి వ్యక్తిగత స్వలాభం చేజారిపోతుందని భావించి, ఏ వో తో చేతులు కలిపి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపకుండా చేశారనే ఆరోపణలు వినపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వమే గ్రామీణ కౌశల్ యోజన పథకాన్ని మూసివేసిన తరువాత, రాష్ట్రంలో ఈ సంస్థ చేస్తున్న పనులు ఏమిటో తెలియని పరిస్థితులలో ఈ సంస్థ ను కొనసాగించడంలో అర్థం లేదని, ఇందులోని ఉద్యోగులనే మరో ప్రభుత్వ సంస్థలో విలీనం చేయడమే శరీఆయినదాని ఉద్యోగులు భావిస్తున్నారు. ఈ సంస్థ ద్వారా ఇన్నాళ్ళూ ఇచ్చిన శిక్షణ, లబ్దిదారుల కు సంబందించి పూర్తి విచారణ చేయాలని ఉద్యోగులు కోరుకొంటున్నారు.



## కొత్తగూడెం కలెక్టరేట్ లో ఏసీబీ దాడి

### రూ 1.14 లక్షలు లంచం తీసుకుంతోఓ పట్టుబడ్డ జిల్లా హార్టికల్చర్ అధికారి

కొత్తగూడెం సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కలెక్టరేట్లో రూ లక్ష 14 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికిన హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి సూర్యనారాయణ., డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించిన సబ్సిడీ పొందెందుకు సర్టిఫై చేసేందుకు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ దాడి. సూర్యనారాయణ అదుపులోకి తీసుకున్న ఏసిబి డిఎస్పి వై. రమేష్.

## పలువురు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సతీష్ కుమార్



ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 ప్రజా మంటలు

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు హింగే అశోక్ మరియు సూరారం గ్రామానికి చెందిన వేముల రవీందర్ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినా హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ గారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇస్తూ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డ్ సభ్యులు యేల్తూరీ స్వామి సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ యూత్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి మదన్మోహన్రావు వేముల సమ్మయ్య వెంకటేష్ యాదవ్ రాజేశ్వరరావు సంపత్ రావు ప్రహల్లాద రావు దూలం సుధాకర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ మీద ఈగ వాలినా ఊరుకోం



### గాడ్సే విధానాలలో బిజెపి నాయకులు

### త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ ది

### టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

హుజురాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

దేశం కోసం ప్రాణాలర్పించిన నెహ్రూ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ పై ఈగ వాలిన ఊరుకోమని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీని బిజెపి నేత బిట్టు రన్వీర్ సింగ్

తీవ్రవాదిగా చిత్రీకరించడం గర్హనీయమని అన్నారు. నెహ్రూ , ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ లు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప మహనీయులని అన్నారు అలాంటి కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు బిజెపి నాయకులు చేయడం సమంజసం కాదని , హేయమని అన్నారు. షిండే వర్గానికి చెందిన ఎంపీ రాహుల్ గాంధీ నాలుక కోస్తామని అనడం తీవ్రమైన విషయమని దీన్ని ప్రధానమంత్రి ఖండించకపోవడం ఆక్షేపనీయమని అన్నారు. బిజెపి నాయకులు గాంధీ విధానాన్ని పాటిస్తున్నారా గాడ్సే సిద్ధాంతాలు పాటిస్తున్నారా ఈ చర్యలతో స్పష్టం అవుతుందని అన్నారు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఇలా దారుణమైన వ్యాఖ్యలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు.



**దిగజారుతున్న రాజకీయాలు:**

నేటి రాజకీయ నాయకులు నైతికతకు నిబద్ధతకు తిలోదకాలిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయాలను దిగజారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వాదులంతా ఇలాంటి వ్యాఖ్యలు చేసే విధానాన్ని ఖండించాలని అన్నారు.. రాహుల్ గాంధీ కాబోయే ప్రధానమంత్రి అని దేశానికి సంపద లాంటివాడని అన్నారు.

నెహ్రూ వేసిన బహుదూరపు బాటలే నేటి భారతదేశ అభివృద్ధికి మార్గమయ్యాయని అన్నారు. మతాల పేరిట ఓట్లు చీల్చి మోడీ ప్రధాని అయ్యారనీ, బిజెపి వాళ్లే కాదు కాంగ్రెస్ నాయకులు కూడా దైవ భక్తులే..కానీ దేవుడి పేరు చెప్పి ఓట్లు బిజెపి లాగా అడగమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు కూడా బిజెపికి రావనీ అన్నారు.

**జమిలి ఎన్నికలపై ఏఐసిసి దే నిర్ణయం:**

ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన జమిలి ఎన్నికలపై ఏఐసిసిదే తుది నిర్ణయం అని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి సీట్లు సాధించేది లేదని ప్రధాని రాహుల్ గాంధీ అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ నాయకత్వం:**

కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేసిన సామాన్య కార్యకర్తలకు సైతం కాంగ్రెస్ నాయకత్వం అండగా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కార్యకర్తగా పనిచేసే న మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ భరోసానిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. సమ్మిరెడ్డి తో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని సమ్మిరెడ్డి నేను కలిసి పార్టీ కోసం కృషి చేశానని గతాన్ని గుర్తు చేసుకున్నారు సమిరెడ్డి మంచి మిత్రుడు అని పదవి బాధ్యతలు స్వీకరించే సమయంలో ఇది జరగడం దురదృష్టకరమని అన్నారు మిత్రుడి కోసం నిజామాబాదు పర్యటన కూడా వెళ్లకుండా జమ్మికుంటకు వచ్చానని ఆయన అన్నారు.

**నిమజ్జనం విజయవంతం: మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

రాష్ట్రంలో వినాయక నిమజ్జనం ఉత్సవాలను పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేసే విజయవంతం చేశారని బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కృషి చేసిన అధికారులందరికీ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, అంజన్ కుమార్, సిరాజు హుస్సేన్, పత్తి కృష్ణారెడ్డి , అవేలి దామోదర్ రావు, సొల్లు బాబు, కిరణ్ , కర్ర భగవాన్ రెడ్డి, గూడూరు స్వామి రెడ్డి, పుష్పలత, మేకల తిరుపతి, సుగుణాకర్ రెడ్డి , తోట రాజేంద్రప్రసాద్, కాజీపేట శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్ విడిదొడ్డి శ్రీనివాస్, రాజు, అప్సర్, ఖలీద్, శ్రీనివాస్ పటేల్, పూదరి రేణుక, మల్లీశ్వరి, సునీత, రాధ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..

### మంత్రి పొన్నం ప్రభాకర్ కుఘన స్వాగతం...

### భారీగా పాల్గొన్న కాంగ్రెస్పార్టీ కార్యకర్తలు.

ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 ప్రజా మంటలు

ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ మండల కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వారికి స్వాగతం పలికి శాలువలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ పలు కార్యక్రమాలకు హుజురాబాద్ కమలాపూర్ లోని ఇటీవల మృతి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ మృతి చెందిన విషయంపై పరామర్శించడానికి వెలుచున్న క్రమములో ఇతర కార్యక్రమాలకు వెళ్తున్న సమయంలో మండల కేంద్రంలో కార్యకర్తలతో ముచ్చటించి పలు సమస్యలపై కార్యకర్తలు వారికి వివరించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, టిపిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు సుకినే సంతాజి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి రాజేశ్వరరావు, యాదగిరి గౌడ్ ,తంగళ్ళపల్లి రమేష్, గొర్రె మహేందర్ ,డాక్టర్ రమేష్ భాబు ,బత్తిని రవీందర్ గౌడ్, పాక రమేష్, శనిగరం వెంకటేష్ ,ఈర రమేష్,అనిల్ కుమార్ ,అంబల స్వామి, అంబాల రమేష్,నవీన్ కుమార్, దామెర కాంగ్రెస్ కార్యకర్తలు రామ్ సింగ్ రాజేందర్, కాడారి సుధీర్ కుమార్, మహేందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొని ఘన స్వాగతం పలికారు...





# ఎపిలో సైనికుల సంక్షేమ బోర్డు

### హర్షం వ్యక్తం చేసిన మాజీ సైనికులు

అమరావతి, సెప్టెంబర్ 18 ప్రజా మంటలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మాజీ సైనికులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. సైనికుల సంక్షేమం కోసం సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ సర్కార్ నిర్ణయంపై మాజీ సైనికులు హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారని ప్రశంసలు కురిపించారు. తమ సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇచ్చిన హామీ మేరకు ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సైనికుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసింది. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే హామీ నెరవేర్చారని మాజీ సైనికులు గుర్తుచేశారు. లక్షా పదివేల మాజీ సైనికుల కుటుంబాల పట్ల చూపిన అభిమానం మరవలేమని పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ సైనికులు మీడియాతో మాట్లాడారు. జీవో నెంబర్ 57, 191లను ప్రభుత్వం అమలు చేయాలని అభ్యర్థించారు. జీవో నంబర్ 357 ప్రకారం ప్రభుత్వం నియమించే నియామకాల్లో 2 శాతం ఉద్యోగాలను మాజీ సైనికులకు కేటాయించినప్పటికీ దానిని అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సైనికుల సమస్యలను పట్టించుకోలేదని మండిపడ్డారు. సమస్య గురించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని వివరించారు. మాజీ సైనికులకు హక్కుగా వస్తున్న ఉద్యోగాలను తమకు దక్కేలా చూడాలని కోరారు. గ్రూప్–1, గ్రూప్–2లో 2 శాతం రిజర్వేషన్ను 5 శాతానికి, గ్రూప్–3, గ్రూప్–4లో 10 శాతానికి రిజర్వేషన్ పెంచాలని సూచించారు. మాజీ సైనికులను ఓసీలుగా పరిగణిస్తున్నారని గుర్తుచేశారు. సైనికుల్లో అన్ని కులాల వారు ఉంటారని వివరించారు. దీంతో మాజీ సైనికులకు దక్కాల్సిన ఉద్యోగాలు రావడం లేదని వాపోయారు. రిజర్వేషన్ను సవరిస్తూ నిర్ణయం తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని మాజీ సైనికులు అభ్యర్థించారు.

# అన్య భాషా మాధ్యమం వద్దు... తెలుగు మాధ్యమమే ముద్దు

## సెప్టెంబర్19...తెలుగు మాధ్యమాల దినోత్సవం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

తెలుగు మాధ్యమాల దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 19న నిర్వహించబడుతుంది. తెలుగు మాధ్యమాలలో వాడుక భాషను విజయవంతంగా ప్రవేశపెట్టిన తాపీ ధర్మారావు గుర్తుగా ఆయన జన్మదినం రోజున ఈ దినోత్సవం జరుప బడుతుంది.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంత వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాష లోనే బోధన జరగాలి అని చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలన్నీ- యునెస్కో, వరల్డ్ బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఏ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్లు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి - విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టీ పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతా యని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న మాజీ సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత తాజా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది

# రాజాకార్ల అన్యాయాలను తిప్పికొట్టిన సాహిత్యకారులు

## - జన గొంతుకతో ఉద్యమానికి ఊపిరిపోసిన ప్రజా గాయకులు, కవులు, కళాకారులు

( నిన్నటి సంచిక తరువాయి)

సింగరేణి గని కార్మికుల ఉద్యమనేత అయిన శేషగిరిరావు విప్లవ సిద్ధాంతాలను ఆవాహన చేసుకున్నాడు. ప్రభుత్వ నిర్బంధాలు, నిషేధాలు ఎదుర్కొంటూ అజ్ఞాతవాసం గడుపుతూ కార్మికుల సంఘాన్ని నడిపించాడు.

"భావి సంతతుల భాగ్యోదయమే
తమ లక్ష్యమ్ముగ త్యాగము చేసిన. . . .
అమర మూర్తిపై వెలసిన వీరా
అమరజీవి శేషగిరి"

అంటూ కార్మికవర్గం అతని మరణ వార్తను విని కంటతడి పెట్టుకున్నారు. చిదురం యాదగిరి, వక్కంతుల సూర్యం, పాశం రామిరెడ్డి, కడవెండి వీరుడు మ%శీ%దడి సోమిరెడ్డి, ఎర్ర సత్యం, ఆకారపు సైదులు, గింజాలూరి పిచ్చయ్య, గుండా వెంకన్న, జొన్నలగడ్డ రంగారెడ్డి వీరంతా కూడా నిజాం పాలనకు వ్యతిరేకముగా శత్రువులపై పోరాటాలు చేశారు. నిజాం సైనికులు, రజాకారుల దాడులు చేస్తూ ఉంటే పోరాట%శీ%లో ఉన్న యాదగిరి గుండెల్లోంచి తుపాకీ గుండు దూసుకుపోయి నేల కొరిగాడు.

"భీమ రూపమున్న ప్రేమ బలసంపన్న
రామరాజ్యము చేయ ప్రజల క్షేమమ్ముకై
అమరజీవుడవైతివా అన్నా యాదన్న. . . . "

"కష్టజీవుల పార్టీ కమ్యూనిష్టనగానే
కులోల్ల అగచాట్లు కూలిపోతాయంచు. . . . "

భీకారమైన పోరాటం చేసిన వీరులు ఒక్కొక్కరు నేల రాలుతుంటే ప్రజలు సాయుధ సమరంలో మరింత బలంగా ముందుకు నడిచారు. ఆనాటి పోరాటం రైతులకు, కార్మికులకు కొండంత ఆసరాగా నాయకులు చైతన్యాన్ని అందిస్తూ వచ్చారు.

"సంఘ శక్తికి సాటి ఏమిటని
సర్వ జనులు సంఘాన నిలువడని. . . .
వీరులుగా పోరాడగా జేసిన గోపాలరెడ్డి"

అంటూ నిజాం పాలనకు వ్యతిరేకంగా గన్ను బట్టి యుద్ధరంగంలోకి దూకిన వీరుడు గోపాలరెడ్డి. సైనికుల చేతుల్లో తూటాలు దెబ్బలకు శరీరమంతా చిల్లులుపడి నేలకొరిగాడు. ప్రజలందరూ గోపాల్రెడ్డిని యాది చేసుకుంటూ పాటలు పాడుకొని స్మృతిగా గుండెల్లో దాచుకున్నారు. "రష్యా లింగులు, పానుగోటి సీతారామారావు, ఐలయ్య, కుర్రారం రామిరెడ్డి, బద్దం నారాయణ, కొంతం కొండలరెడ్డి, కోదండ రామిరెడ్డి, దాసరి లింగన్న వీరంతా కూడా కమ్యూనిస్టు పార్టీలోను, గెరిల్లా దళంలోను, కార్మిక వర్గ పోరులోను నాయకులుగా ముందుండి పోరాటాలు చేస్తూ కాలం గళాన్ని వినిపించిన వీరాది వీరులు. మిలటరీ సైన్యాల ధాటికి దళం చిక్కి పోరాటంలో లింగులు మరణించాడు.

"నల్లగొండ బలిదాన
రక్తా%శీ%క పీఠమదే
తెలంగాణ గగనాన
అరుణ తారై మెరయ"

అంటూ తెలంగాణ పోరాట సమరంలో దూకిండు సీతారామారావు. చివరికి పోరాడుతూనే అమరుడైనాడు. ఇంకా యూనియన్ సైన్యాలు రంగ ప్రవేశం చేశాయి. కుర్రారం రామిరెడ్డి మిలటరికి దొరికిపోయాడు. ఆ తరువాత ఉస్మానియా దవాఖానలో చనిపోయాడు. తెలంగాణ ప్రజానీకం మాత్రం ఆయన పోరాట పటిమను కొనియాడుతూ జానపద వృత్తికళాకారులు ఆ వీరిని గాధలను ఇప్పటికి కథలుగా ప్రజల హృదయాలలో దాచుకున్నారు.

"దొర బిడ్డయై పుట్టినాడ%శీ%డీ, కుర్రారములోనండీ
రెడ్డిజాతి బంగారుకడ్డీ కుర్రారం రామిరెడ్డి
చక్కగా చదివినాడు బల్ పెక్కు నేర్పుతోను
సాయుధ పోరటంలోన తనందాన
జాగు సేయకను దుమికినాడురా
లెవీ ధాన్యము, వెట్టి చాకిరిని
ఎగుర గొట్టుటకు పోరు సల్పేను
నాజీ నైజాం ముష్కరులందరు
రజాకార్ల గుండాల నందరినీ
తరిమి తరిమి గొట్టే రామిరెడ్డి"



అనుకుంటూ ప్రజలు ఇలా గుర్తు చేసుకునేవారు. కళారూపాలు అంతటి ప్రభావాన్ని కల్పించేవి. 'దున్నేవాడికే భూమి హక్కులని' ఆనాడు ప్రజానీకం చేయి చేయి కలిపి సమర శంఖం పూరించారు. నిజాం, రాజాకారుల గుండెల్లో తూటాలు గుండ్లు దించారు.

మిలటరితో పోరాడుతూ చివరి వరకు ప్రాణాలను చేతుల్లో పెట్టుకొని పోరాటాలు సాగించిన వీరులు గంగవరపు శ్రీనివాసారావు, సాయం గంగులు, గంగూరి గోపయ్య, వీరయ్య, మోదరపు రామచంద్రయ్య, అమరవీర రంగాచారి, పెదిరే రాజిరెడ్డి, బొమ్మకంటి గోపయ్య, గుత్తా సీతారామిరెడ్డి, ఫైళ్ల రామచంద్రారెడ్డి, నరిక%శీ%టి వెంకులు, పద్మరెడ్డి, రామలక్ష్మణులు రాము, భల్లు, దేవసాని వెంకటయ్య మొదలైనవారు జమీందారులకు, రాజాకారులకు, నిజాం పాలనకు వ్యతిరేకముగా దొరల పాలనను అంతం చేయడానికి నడుము బిగించుకున్నారు. 1948లో రజాకారులు దళ నాయకులను, ప్రజలను చుట్టుముట్టి కాల్పులు జరిపారు. అందులో గోపయ్య మరణించే స్థితిలో ఉన్నప్పుడు రజాకారున్ని ఒకరిని చంపి తాను చనిపోయాడు. సంఘం పేరుతోటి దేశముఖ్ దుర్మార్గాలకు చెక్కు పెట్టారు. 1952లో ఉద్యమం విరమణ సమయం అసన్నమైనది. నల్ల చిన నర్సింహులు కదనరంగంలోకి దూకి 6 గురు నిజాం సైనికులను కాల్చి చంపాడు.

"నిజాములో ప్రతి
బజారులో, మా
ధ్వజా ఎర్రనిది ఎగురేస్తాం"

మంటూ ప్రజలు స్మృతి గీతాలు పాడుకున్నారు. "నన్ను చంపిన నా ఉద్యమం ఆగదు" అంటూ పుల్లయ్య దళాలకు రక్షణ కవచంగా ఉన్నాడు. చివరికి వీర మరణం పొందాడు. జనరల్ ఎలక్షన్లు వచ్చిన తరుణంలో వీరిని అందరిని కాల్చి చంపారు. ఎర్ర నర్సిరెడ్డి తెలంగాణ విప్లవోద్యమంలో కార్యకర్తగా ఉన్నాడు. అనేక పోరాటాలల్లో పాల్గొని రాజాకారులను తరిమి తరిమి కొట్టాడు. "దరిలేని బానిస
చాకిరి
నరహంతకుల గుండాగిరి
ఇకవద్దని ఇది రద్దని
పోరాడి నేలకు ఒరిగినా
రణధీరులారా లాల్ సలామ్" అంటూ ప్రజానీకం పాటల రూపకంగా వారిని స్మరించుకుంటూ యుద్ధరంగంలో దూసుకుపోతున్నారు.

"తెలంగాణ గడ్డపైన వెలసిన ఘన వీరుడా
పీడిత ప్రజ సౌఖ్యానికి పోరిన రణధీరుడా"

గాలి హన్మయ్య, గుండా వెంకన్న, సబ్బు లింగారెడ్డి, కొప్పుల వెంకటరెడ్డి, గజ్జెల రామనర్సింహారెడ్డి, ముత్తరపు వెంకయ్య, సూర్యనారాయణ మొదలైన వీరుల అద్భుత సాహసం కనివిని ఎరుగని పోరాటంగా చెబుతారు. వీరిని స్మరించుకుంటూ పాటలు పాడుతూ ప్రజలు చైతన్య పరుస్తుంటారు.

"చంద్రన్న నీ చరితమూ
లోకాన చెట్టయ్యి నిలిచిందిరా. .

నాజీ నైజాం చట్టములను లెక్క చేయక ధిక్కరించి
న్యాయమైన గ్రామ రాజ్యాలు నిల్పి ప్రజలకు చూపినావు"

అనుకుంటూ గండ్ర చంద్రారెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి వీరులను తలచుకుంటూ ప్రజలు వీర గేయాలు పాడుతూ పోరాటం చేస్తూ రజాకారు సైనికులను తుదముట్టిస్తున్నారు.

"వీరుడు మన బిజ్జు వెంకన్నగారికి
నీరా%శీ%జనాలర్పించగా సోదరా
వేగమే రారమురా"

అంటూ వెంకన్న వీరత్వాన్ని పొగుడుతున్నారు ప్రజదండు.

పరగాన వీరుడు ఉప్పల రామయ్య, కేశబోయిన ముత్తయ్య, వెంకట వీరమల్లు, సీమ గురువయ్య, కొల్లు నందయ్య వీరంతా కూడా గ్రామ భూస్వాముల ఆగడాలను సహించక పోరుబాటలు పట్టి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడినారు. వీరి చరిత్ర చరితార్థంగా మిగిలిపోయింది. తెలంగాణ సాయుధ పోరులో ఎందరో వీరుల చరిత్ర చేదిరిపోని చిహ్నాలుగా మిగిలిపోయింది. అభినవ తా%శీ%ద్ర పాపరాయుడు చింతపల్లి పాపారాయుడు, రైతు ఉద్యమ నేత అనుమర్లపూడి సీతారామారావు, కాట్రగడ్డ చిన వెంకట్రాయుడు, చల్లపల్లి నారాయణరావు, చలసాని శ్రీనివాసరావు, నడకుదుటి లక్ష్మీపతి, రావి భీమారావు, చలసాని కాంచనరావు, అట్లూరి వెంకట చలపతిరావు, ఎరువ వెంకట్రామిరెడ్డి, ద్రోణావల్లి సత్యప్రసాద్, కీర్తి సుబ్బారావు, కంఠంనేని వేకతరత్నం విప్లవ పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి వీరులను స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమం సమరంలో భూస్వాములకు, దోపిడీ దారులకు, దొరల పాలన గడీలను నేలమట్టం చేయడానికి ప్రజా పోరులో ప్రజలు, మేధావులు, కమ్యూనిస్టు నాయకులు అందరూ సాయుధ రైతాంగానికి చేయుతనిచ్చారు. ప్రతి పల్లె పల్లెకు భూమి హక్కులు, భూమి దున్నేవాడికే హక్కులులాంటివి గ్రామాలలో భూముల్ని పంచి పెట్టారు. ఎందరో వీరులు వీరమరణం పొందినవాళ్లను నిత్యం స్మరించుకుంటూ స్మృతి గీతాలు అల్లుకున్నారు, పాడుకుంటూ ప్రజల్లో చైతన్య గీతాలు ప్రకృతిలో బలంగా నాటుకుపోయాయి.

"ఒరిగిన యోధుల సమాధి మీద
నందనవనాలు నాటి వచ్చాను
మొగ్గ మొగ్గకు విషాద సంతప్త
జీవన రాగాలు నేర్పి వచ్చాను"


అంటూ తెలంగాణ వీరులను తచుకుంటూ పోరాటాలు చేశారు.

"మర్చిపో మొకనాటికైనా
చేరిగిపో వెన్నె%శీ%ల్లకైనా
అరుణారుణ వందనాలు
అందుకో మృత్యుంజయా"

అంటూ ప్రేరప మృత్య%శీ%జయుడు, నర్రా ఆంజనేయులు, కలిడింది సూర్య నారాయణరాజు, చింతం సత్యనారణదాసు, బొమ్మన బసవరాజు, తోరాట లక్ష్మణ మూర్తి, కందికట్ల నాగభూషణం లాంటివాళ్ళు తెలంగాణ గడ్డపైన పోరు సల్పి అమరులైనారు. వీరు స్మృతికి అంకితంగా

"పరాజయం లేని శక్తి
ప్రజా శ్రేణిదని తలచి
లెక్ష్యసిద్ధి కొరకుపోరి
ప్రాణాలను అర్పించిన"

అంటూ ప్రజలు పాడుకున్నారు. బైరాన్ పల్లి అమర గాధలు చెప్పలేనన్నీ విషాద గాధలుగానే మిగిలిపోయాయి. కరీంనగర్, మెదక్ జిల్లాల్లో 60 మ%శీ%ది రజాకారులు బైరాన్ పల్లి పై దాడి చేశారు. కొందరు భార్యలను, పిల్లలను, ముసలివాళ్లను కోల్పోయారు. నానా రకాల చిత్రహింసలు పెట్టి కళ్లల్లో కారం చల్లి చ%శీ%పేవారు రజాకార్ల గుండాలు. ఆనాటి తెలంగాణ వాణిని వినిపించిన గొప్ప పత్రిక సంపాదకుడు షోయోబుల్లా ఖాన్ తెలంగాణలో జరుగుతున్న దమన కాండను పత్రిక రూపకంగా ప్రచురణ చేసి ప్రజలను చైతన్యవంతంగా తయారు చేశాడు. పోరాటంలో ప్రజల పక్షాన నిలిచాడు. 'రయ్యత్' పత్రికలో గ్రంథాలయ స్థాపనలు, తెలంగాణ భాషా, యాసలు



అనగదొక్కుతున్న తరుణంలో షోయోబుల్లా ఖాన్ ధైర్యంగా నిజాం ప్రభువులకు వ్యతిరేకంగా రాస్తుండేవాడు. చివరికి 1948 ఆగస్టు 21 రోజున రజాకారుల చేతుల్లో ఘోరంగా నరికి వేయబడ్డాడు. తెలంగాణ ప్రజలు అంతా ఒక్కసారిగా స్తబ్ధంగా ఉండిపోయారు. ఆయన మరణం జీర్ణించుకోలేక ఎందరో పోరాట యోధులు వీరమరణం చెందారు. ఆంధ్రమహా సభ నాయకుడు మందముల నర్సింగరావు, రావి నారాయణ రెడ్డి, నారాయణ పవార్, బియన్ రెడ్డి, సుద్దాల హనుమంతు, ఆరుట్ల రామచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమల మొదలైనవారు అంతా కూడా తెలంగాణ విముక్తి కోసం అనేక పోరాటాలు జరిపి చివరికి ప్రాణాలు విడిచారు.

వారిని తలచుకుంటూ గ్రామాలల్లో స్మృతి చిహ్నాలు ఏర్పాటు చేసి పాటలతో, దరువులతో, కాళ్ళ గజ్జల సప్పుళ్లతో గీతాలు అలపించేవారు. ప్రతి తెలంగాణ సాయుధ వీరులను ప్రజానీకం వారి గుండెల్లో దాచుకున్నారు. చివరికి తెలంగాణ పోరాట సమరంలో భారత ప్రభుత్వం దిగివచ్చి నిజాం సర్కార్ తలవంచి భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావాలని ఆదేశాలిచ్చింది. అప్పుడు నిజాం ఏమి చేయలేక భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ విముక్తి అయిన రోజుగా గుర్తుండి పోతుంది.

ఇలాంటి సంఘటనలను చిరస్థాయిగా ఉండిపోయే విధముగా కవులు, రచయితలు, కళాకారులు అంతా ఒక్కటిగా చేరి తెలంగాణ విముక్తి కొరకు వివిధ రకాల ఉద్యమాలు చేశారు. తెలంగాణ సాయుధ విముక్తిలో భాగంగా కాళోజీ 'నా గోడవ', దాశరథి కృష్ణమాచార్యులు 'అగ్నిధార', వట్టికోట ఆళ్వారు స్వామి 'ప్రజల మనిషి, గంగు' నవలలు రాశారు. దాశరథి రంగాచార్య 'మోదుగు పూలు', 'జానపదం', పోట్లపల్లి రామారావు కథలు, నెల్లూరి కేషవస్వామి కథలు, నవలలు, తిరునగరి రామాంజనేయులు బుర్ర కథలు, నాటకాలు, సుంకర నారాయణరావు వీధి భాగోతాలు, బుడుబుక్కలాటలు, బుర్ర కథలు, షేక్ నాజర్ నాటకాలు, సుద్దాల హనుమంతు పాటలు, వీర తెలంగాణ యక్షగానం, బియన్ రెడ్డి 'ఆయువు పట్టు' కథ, నవలగా రూపుదిద్దుకొని తెలంగాణ విముక్తి పోరాటానికి దారులు పర్చాయి.

రకాల తెలంగాణ పోరాట పాటలు, కళారూపాలు, కవిత్వాలు, కథలు, నవలలు అంతా ఇంతగాదు తెలంగాణ పోరాట పటిమ ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలుగకుండా ఉండేలా జాగ్రత్త పడుతూనే పెత్త%శీ%దారుల నీచపు ఆలోచనలతో కొందరు వారికి వంతపాడి తెలంగాణ భవిష్యత్తును తాకట్టు పెట్టారు. అయిన మొక్కవోని ధైర్యంతో తెలంగాణ ఆత్మగౌరవ పతాక చెక్కు చెదరకుండా ఎందరో త్యాగధనులు భవిష్యత్ తెలంగాణ బిడ్డలకు ధారబోసిన్రు. అందుకే 'తెలంగాణ విమోచన వేడుకలను సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆనాటి అమర వీరుల త్యాగాలకు ప్రతి ఫలమే ఈనాడు మనమిచ్చే నిజమైన తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక సందర్భమిది.

డా. ఓర్సు రాయలింగు
98494460279

## ఆర్టీసీ బస్సులో గుండెపోటు, ప్రయాణికుడు మృతి

గొల్లపల్లి సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలం తిరుమలాపురం (పి.డి) గ్రామానికి చెందిన పబ్బ రవిందర్ 52 సం. ఉదయం గూడెం గుట్ట సత్యనారాయణ స్వామి వ్రతం పాల్గొని తిరిగి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సందర్భంలో గుండెపోటు రావడంతో ఆర్టీసీ సిబ్బంది, తోటి ప్రయాణికులు గమనించి సీపీఆర్ నిర్వహిస్తూ 108 అంబులెన్స్ కు కాల్ చేయగా విషయం తెలుసుకున్న మండల వైద్య బృందం, పోలీసులు వెల్గటూర్ బస్టాండ్ వద్దకు వచ్చి పరీక్షించి గుండెపోటుతో మృతి చెందినట్లు ధ్రువీకరించి అంబులెన్స్ లో మృతుడి శరీరాన్ని ఇంటికి చేర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన సతీష్ కుమార్



ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు హింగే అశోక్ మరియు సూరారం గ్రామానికి చెందిన వేముల రవీందర్ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినా హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇస్తూ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డ్ సభ్యులు యేల్తూరి స్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, యూత్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి మదన్మోహన్ రావు, వేముల సమ్మయ్య, వెంకటేష్ యాదవ్, రాజేశ్వర రావు, సంపత్ రావు, ప్రహ్లాద రావు, దూలం సుధాక, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన స్వాగతం భారీగా పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు

ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):





ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ మండల కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వారికి స్వాగతం పలికి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ పలు కార్యక్రమాలకు హుజురాబాద్ కమలాపూర్ లోని ఇటీవల మృతి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ మృతి చెందిన విషయం పై పరామర్శించడానికి వెలుచున్న క్రమములో ఇతర కార్యక్రమాలకు వెళ్తున్న సమయంలో మండల కేంద్రంలో కార్యకర్తలతో ముచ్చటించి పలు సమస్యలపై కార్యకర్తలు వారికి వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, టిపిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు సుకినే సంతాజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి రాజేశ్వరరావు, యాదగిరి గౌడ్ ,తంగళ్ళపల్లి రమేష్, గొర్రె మహేందర్, డాక్టర్ రమేష్ భాబు, బత్తిని రవీందర్ గౌడ్, పాక రమేష్, శనిగరం వెంకటేష్, ఈర రమేష్, అనిల్ కుమార్, అంబాల స్వామి, అంబాల రమేష్, నవీన్ కుమార్, దామెర కాంగ్రెస్ కార్యకర్తలు రామ్ సింగ్ రాజేందర్, కాదారి సుధీర్ కుమార్, మహేందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొని ఘన స్వాగతం పలికారు.

## గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాపై పలు పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం

జగిత్యాల సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):




2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగముగా గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ క్రమము తేదీ 13.09.2024 రోజున డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించడం జరిగింది. అందులో భాగముగా తేదీ 18.09.2024 రోజున జిల్లా కలెక్టరు జగిత్యాల అధ్యక్షతన జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశం యందు గ్రామ పంచాయతీలలో ప్రచురించిన ఓటర్ల జాబితాపై తేదీ.14.09.2024 నుండి తేదీ.21.09.2024 వరకు అభ్యంతరాల స్వీకరణ తీసుకోవడం జరుగుతున్నదని, తేదీ.26.09.3024 వరకు అభ్యంతరాల పరిష్కారం చేయబడునని, తుది ఓటర్ల జాబితా తేదీ.28.09.2024 రోజున అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించడం జరుగుతున్నదని తెలిపినారు. తదుపరి అన్ని గ్రామాలలో ఓటర్ల జాబితాపై ప్రజలకు అవగాహన కలగడానికి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో కాకుండా గ్రామములోని ముఖ్య కూడలిలో కూడా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగింది. అలాగే ప్రజలు కూడా ఇట్టి ఓటర్ల జాబితా పై అవగాహన చేసుకొని , ఏమైనా అభ్యంతరాలు వుంటే గ్రామ పంచాయతీలో కానీ, మండల పరిషత్ కార్యాలయంలో కానీ తెలుపుటకు తెలిపినారు. అలాగే ఒక కుటుంబ సభ్యులు ఒకే వార్డు యందు వుండేలా తగు చర్యలు తీసుకొనుటకు పంచాయతీ కార్యదర్శులకు మరియు ఎంపీడీవో లకు అదేశములు ఇవ్వడం జరిగినదని తెలిపినారు. ఇట్టి సమావేశం యందు సత్యప్రసాద్ జిల్లా కలెక్టరు, శ్రీ రఘువరన్ జిల్లా పంచాయతీ అధికారి, కాంగ్రెస్, భారతీయ జనతాపార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ,భారత రాష్ట్ర సమితి ఏఐఎంఐఎం, టిడిపి జిల్లాస్థాయి నాయకులు హాజరైనారు.



## తుమ్మేటి కుటుంబాన్ని పరామర్శించిన టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**తుమ్మేటి సమ్మిరెడ్డి తో 32యేండ్ల అనుబంధం- మంచి మిత్రున్ని కోల్పోయాను..**

**ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి దశ నుండి మా ఇద్దరి అనుబంధం**

జమ్మికుంట సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి దశ నుండి తుమ్మేటి సమ్మిరెడ్డి నేను మంచి మిత్రులం అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్అన్నారు. బుధవారం సమ్మి రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చడానికి జమ్మికుంటకు విచ్చేసిన పీసీసీ చీఫ్ సమ్మిరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చాడు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి తో తనకు ఉన్న స్నేహ బంధాన్ని నెమరు వేసుకున్నాడు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటా నని హామీ ఇచ్చాడు. తనతో పాటు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆశలన్నీ క్యాబినెట్ పైనే టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):



ఈనెల 20న జరిగే క్యాబినేట్ మీటింగ్ పైనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దసరా ముందు డీఏలు, పీఆర్సీ, పెండింగ్ సమస్యలపై తీపి కబురు చెప్తారని ఎదురుచూపులు చూస్తున్నామని, ఎంతోకాలంగా డీఏ (కరువు భత్యం), పీఆర్సీ (పే రివిజన్ కమిషన్), ఇతర సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. మొత్తం ఐదు డీఏలు, రెండో పీఆర్సీ నివేదిక తోపాటు ప్రత్యేక ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఆగస్టు 15 తర్వాత ఉద్యోగులకు డీఏలు ప్రకటిస్తారని అంతా భావించామని,ప్రభుత్వం కూడా రైతు రుణ మాఫీ పూర్తైన వెంటనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు సంబంధించిన డీఏలను ప్రకటిస్తామని ప్రకటించింది. కానీ రైతు రుణ మాఫీ తర్వాత ప్రభుత్వం ఎలాంటి ప్రకటన లేదు. దసరా, దీపావళి పండుగల దృష్ట్యా పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తమ టి.పి.సీ.ఏ. రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఈ నెల 13 న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు వినతిపత్రం సమర్పించామన్నారు. దీంతో ఈనెల 20న జరిగే క్యాబినెట్ సమావేశంలోనా పెండింగ్ డి.ఏ.ల విడుదల, పీ ఆర్.సీ. ఫిట్మెంట్, నగదు రహిత వైద్య సౌకర్యాలపై, తదితర ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వంను కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, నాయకులు పబ్బా శివానందం, విఠల్, సత్యనారాయణ, దేవేందర్ రావు, నారాయణ, మధుసూదన్ రావ్, ప్రసాద్, మురళీదర్, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చర్లకోల శ్వేతా లక్ష్మారెడ్డి మృతి మాజీ మంత్రి రాజేశం గౌడ్ సంతాపం



హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు): బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి శ్రీమతి చర్లకోల శ్వేతా లక్ష్మారెడ్డి మరణం పట్ల మాజీ మంత్రి గౌడిసెల రాజేశం గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులో శ్వేత మరణం తీరని బాధ అని , తను తెలంగాణ కోసం ఎంతో కృషి చేశారని, అలాగే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఎప్పుడు తోడుండి ఎంతో ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారని మాజీ మంత్రి రాజేశం గౌడ్ పేర్కొన్నారు.

## నూర్ బాషా సంఘ నూతన అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే

మెట్ పల్లి సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

మెట్ పల్లి పట్టణ 9వ వార్డులోని ఇటీవల నూర్ భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రబ్ గారిని మరియు ఆర్టీసీ ఉద్యోగి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా గట్ల రమేష్ ను వారి ఇంటికి వెళ్లి శాలువతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు స్థానిక 9వ వార్డ్ కౌన్సిలర్ మొరపు గంగాధర్, కౌన్సిలర్ బంగారు కళ్ళ కిషోర్, నాయకులు ఎనుగందుల శ్రీనివాస్, జావిద్, వెంకటేష్, సలీం, మొరపు తేజ, గజంగి రాజు, మహేష్, రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.







## గల్ఫ్ కార్మికుల కల నెరవేర్చిన జీవో 205

వేములవాడ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

దీర్ఘకాలికంగా కాలయాపనకు గురైన గల్ఫ్ సంక్షేమం కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గల్ఫ్ అంశాన్ని పరిగణలోకి తీసుకొని, సంక్షేమ కార్యాచరణకు బీజం వేయడాన్ని స్వాగతిస్తున్నామని, ముందు నుండి ప్రత్యేక చొరవ తీసుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, గల్ఫ్ దేశాల్లో ఉన్న 15 లక్షల కార్మికుల తరఫున ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. గత 15 సంవత్సరాలుగా, గల్ఫ్ కార్మికుల పోరాటం,చేశారు పోరాట ఫలితంమే ఈ జీవో 205, గల్ఫ్ కష్టాలను ప్రభుత్వం ఈ రోజు గుర్తించింది అని రాజాగౌడ్ అన్నారు సెప్టెంబర్ 16వ తేది గల్ఫ్ కార్మికులకు పండగ రోజు. యెన్నో దశాబ్ద సంవత్సరాల ఉద్యమం ఫలించింది. చాలా సంతోషం వ్యక్తం చేశారు త్వరలో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి, కార్మికులను ఆదుకోవాలి. ఇక కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు చేయవలసిన సౌలతుల కోసం ప్రణాళిక రూపొందించాలి,కేంద్ర ప్రభుత్వం ద్వారా10 లక్షల రూపాయల విలువైన 'ప్రవాసీ భారతీయ బీమా యోజన' అనే ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని చేర్పించలి,అని పెద్దన్న స్తానం రాష్ట ప్రభుత్వానిది అయితే, తండ్రి స్థానం కేంద్ర ప్రభుత్వానిది, కాబట్టి కేంద్రం ఆలోచన చేయాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ అన్నారు.

## పౌర్ణమి సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పారాయణం







జగిత్యాల సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భాద్ర పద పౌర్ణమి సంధర్భంగా స్వామి ఉత్సవమూర్తికి అభిషేకము, అలంకారం, హారతి,సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, జరిగింది. ప్రముఖ గాయకులు నరేంద్ర శర్మ ఆద్వర్యంలో విశేష పూజాదికాలు జరిగాయి.ఈ కార్య క్రమంలో అధ్యక్షులు బట్టు సుధాకర్, విరబత్తి ని శ్రీనివాసు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, గుడి కందుల శ్రీనివాస్, నూనె రాధా కిషన్, ఉటూరి ఉమాపతి, మానుక సంతోష్, కొత్తపెల్లి శ్రీనివాస్, కొత్తపెల్లి నాగ భూషణం, ఎలగ%శీ%ధల నాగ భూషణం పాల్గొన్నారు.

## నామకరణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



గొల్లపల్లి సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ మనుమడు నామకరణ మహోత్సవంలో బుధవారం పాల్గొని బాబును ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, డైరెక్టర్లు కొక్కుల జలంధర్, ఓరగంటి తిరుపతి, మాజీ సర్పంచ్ లు ఉప సర్పంచులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి పరామర్శ

గొల్లపల్లి సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన అందే మహేష్ అత్యవసర సేవలు అందించే అంబులెన్స్ 108 మాతృమూర్తి అందే లక్ష్మీ, అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మృతుని కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, కొక్కుల జలంధర్, అందే శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిని కాపాడుతున్నవి శిశు మందిర్ లు

## నిర్వీర్యమవుతున్న ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు పట్టించుకోరు?

## శిశు మందిర్ లు లేకుంటే సమాజమే నిర్వీర్యమయ్యే ప్రమాదం

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

## జమ్మికుంటలో శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాక్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

జమ్మికుంట సెప్టెంబర్ 18 (ప్రజామంటలు): ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తుండటం శోచనీయమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చీపురపుల్లతో సైతం ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పోషిస్తూ దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన మదర్సాలకు ప్రభుత్వాలు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం? అదే సమయంలో భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతిని పెంపొందిస్తూ విద్యను అభ్యసిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలకు ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు?"అని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాకును కేంద్ర మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.... సరస్వతి శిశు మందిర్ గొప్పతనంతోపాటు శిశు మందిర్ కు, కార్పొరేట్ స్కూళ్లకు మధ్య ఉన్న తేడాను వివరించారు. దీంతోపాటు కార్పొరేట్ యుగంలో, విదేశీ విచ్చలవిడి సంస్కృతి కొనసాగుతున్న ఈరోజుల్లో కూడా అన్నింటినీ అధిగమిస్తూ శిశు మందిర్ నిలబడి ఎదుగుతున్నందుకు అభినందించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, కార్పొరేట్ శక్తులు ఈ దేశ చరిత్రను వక్రీకరిస్తూ విదేశీ భావజాలం, సంస్కృతిని పెంపొందిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఏమన్నారంటే కేంద్ర మంత్రి మాటల్లోనే...

తెలంగాణలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 20 వేలకుపైగా స్కావెంజర్ పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టించుకోవడం లేదని బండి సంజయ్ మండిపడ్డారు. మధ్యాహ్న భోజన బాధ్యత కూడా ప్రధానోపాధ్యాయులపైనే పెట్టారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ శాఖకు విద్యా మంత్రి కూడా లేకపోవడం శోచనీయం.

భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతికి అనుగునంగా విద్యను అభ్యసిస్తున్న ఏకైక పాఠశాల సరస్వతి శిశు మందిర్ మాత్రమే. దీంతోపాటు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను, రాష్ట్రాల్లో ఎదురవుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు విద్యార్థులకు బోధిస్తూ సమకాలీన అంశాలపై అవగాహన కల్పిస్తున్న సంస్థ కూడా సరస్వతి శిశు మందిర్ మాత్రమే. శిశు మందిర్ లు లేకపోతే సమాజం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉంది. అట్లాంటి శిశు మందిర్ ల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి సహకారం లేకపోవడం బాధాకరం. అదే ప్రభుత్వం ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు మాత్రం భారీ ఎత్తున నిధులిస్తుండటం శోచనీయం. చీపురపుల్లతో ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న మదర్సాలకు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం?

నేను శిశు మందిర్ విద్యార్థినని గర్వంగా చెప్పుకోగలుగుతున్నా. నాతోపాటు మా అన్నయ్యలు, అక్క కూడా శిశు మందిర్ లోనే చదువుకున్నరు. 1 కోటి 30 లక్షల రూపాయలతో వ్యయంతో ఈరోజు గర్ల్స్ హాస్టల్ భవనం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో రెసిడెన్షియల్ స్కూల్ గా మారడంవల్ల దూర ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి వచ్చి ఈ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారు. కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్లసహా ఉమ్మడి జిల్లాతోపాటు పొరుగు జిల్లాల నుండి ఇక్కడికి చదువుకుంటున్నారు. యోగా, శాఖ, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వ్యవసాయాన్ని కూడా నేర్పించడం ఈ స్కూల్ ప్రత్యేకత.

1973లో ఇక్కడ సరస్వతి శిశు మందిర్ ప్రారంభమైంది. పదేళ్ల తరువాత 1983లో విద్యారణ్య ఆవాస కేంద్రాన్ని 41 మంది విద్యార్థులతో ఏర్పాటు చేసుకున్నరు.. ఆనాడు 4, 5, 6 తరగతులే ప్రారంభించుకున్నం. ప్రస్తుతం ఈ అవాస కేంద్రంలో 360 మంది బాలురు, 150 మంది బాలికలతో కలిసి మొత్తం 510 మంది విద్యార్థులకుపైగా చదువుకోవడం సంతోషంగా ఉంది. 1981లో అప్పటి జిల్లా కలెక్టర్ శర్మగారు ఈ కేంద్రం కోసం 20 ఎకరాల స్థలాన్ని మంజూరు చేశారు. నాటి ప్రభుత్వ ధర చెల్లించి ఈ స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇక్కడ చదువుకున్న వాళ్లలో ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, రాజకీయ నాయకులయ్యారు. విదేశాల్లో సొంతంగా కంపెనీలు ఏర్పాటు చేసుకుని ఎంతో మందికి ఉద్యోగాలు కల్పిస్తూ స్థిరపడ్డ వాళ్లు కూడా ఉన్నారు. సంతోషకరమైన విషయమేందంటే... శిశు మందిర్ లో చదువుకున్న వాళ్లు ఏ రంగంలో ఉన్నా సరే...జాతీయవాద భావజాలంతో పనిచేస్తుండటం చాలా సంతోషంగా ఉంది.

ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట తాసిల్దార్ రమేష్ శ్రీ సరస్వతి శిశు మందిర్ జిల్లా కార్యదర్శి తేలే రాజమౌళి, డాక్టర్ చిటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల రాజయ్య, చిదురాల భాస్కర్, చిన్నపరెడ్డి, నాతాడి మంజుల, ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్ ,శీలం శ్రీనివాస్, డాక్టర్ పచ్చిగా శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కనబోయిన తిరుపతి, కట్టంగూరు దేవేందర్ రెడ్డి, డాక్టర్ వేముల రఘుపతి రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పుప్పాల రఘు, ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, పొన్నగంటి రవి మరియు ప్రధాన ఆచార్యులు సుధాకర్ రావు పాల్గొన్నారు.











# కులగణన చేపట్టాలని, ఫీజుల బకాయిలు చెల్లించాలి

## బీసీ సంఘం డిమాండ్



జగిత్యాల సెప్టెంబర్ 18 (ప్రజామంటలు): కులగణన వెంటనే చేయాలని, ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ల మరియు ఎమ్మార్వో ఆఫీస్ లో ముట్టడి చేస్తామని బిసి సంక్షేమ సంఘం హెచ్చరించింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ పంచాయతీరాజ్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి తదితర స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని, గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు 4500/- చెల్లించాలని డిమాండ్ చేస్తూ,ఈనెల 20న చలో కలెక్టరేట్ మరియు మండల ఆఫీసుల ముట్టడి కార్యక్రమం జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కులగణన చేయడం లేదని, ఎన్నికల వాగ్దానం ప్రకారం బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచడం లేదని, రాహుల్?గాంధీ ఇచ్చిన వాగ్దానం నెరవేర్చురా? దిక్కరిస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాహుల్?గాంధీ బీసీల గురించి అనుకూలంగా మాట్లాడుతున్నారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంపు గురించి మాట్లాడడం లేదనీ, అణిచివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదని, ఇప్పటికీ అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లను పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసిందని, అగ్రకులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడురోజులలో లోక్?సభ, రాజ్యసభలలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కానీ 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా? మన దేశంలో బీసీలకు ఇదే న్యాయమా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాయని పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాయని లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు.

ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్?గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగసభలలో ప్రతిరోజు కులగణనను జరుపుతామని, దాని ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని, బడ్జెట్ కేటాయిస్తామని, బీసీ ఎజెండా ఎత్తుకొని, బీసీల అభిమానం చూరగొంటుంటే, ఇక్కడ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు 4500 ఉన్నాయని వీటిని చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు): గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని (283) గ్రామ పంచాయతీ పరిధిలో (2576) వార్డులు ఉన్నాయని, ఇందులో భాగంగా (2,02,981) పురుష ఓటర్లు ఉండగా, (2,06,573) మహిళా ఓటర్లు కాగా, ఇతరులు నలుగురితో కలిపి మొత్తం (4,09,558) మంది ఓటర్లు నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో మొత్తం పోలింగ్ కేంద్రాలు (2576) కాగా, బ్యాలెట్ బాక్సులు (2041) ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది మొత్తం (5669) మంది ఉన్నారని తెలిపారు. అలాగే ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయన్నారు. దీనిలో భాగంగా మొదటి దశలో జనగామ నియోజకవర్గంలో నర్మేట, తరిగొప్పుల, బచ్చన్నపేట, జనగామ, లింగాల ఘనపురం మండలాలు ఉండగా, వాటిలో మొత్తం (100) గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు (69025) కాగా, మహిళా ఓటర్లు (70572), ఇతరులు ఒకరుగా మొత్తం (139598) ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు (906) ఉన్నాయన్నారు. రెండో దశలో పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాలు ఉండగా, వాటిలో మొత్తం (91) గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు (57979) కాగా, మహిళా ఓటర్లు (58514), ఇతరులు ఇద్దరుగా మొత్తం (116495) ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు (800)గా ఉన్నాయన్నారు. అదే విధంగా మూడో దశలో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), రఘునాథ పల్లి, జాఫర్గడ్ మండలాలు ఉండగా, వాటిలో మొత్తం (92) గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు (75977) కాగా, మహిళా ఓటర్లు (77488), ఇతరులు ఒకరుగా మొత్తం (153466) ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు (870)గా ఉన్నాయని వివరించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు. ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని , వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. అదే విధంగా ఓటర్ల జాబితాపై 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, 26వ తేదీ లోపు మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టి, 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, భాజపా ప్రతినిధి ఏ. విజయ భాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, బీఎస్పీ ప్రతినిధి ఎం. చంద్రశేఖర్, టీడీపీ ప్రతినిధి రామిని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ సంస్థల నుండి తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ దరఖాస్తులు

జనగామ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు): అర్హులైన మైనారిటీస్ (ముస్లిం, సిక్కులు,బౌద్ధులు, జైనులు, పార్శీకులు) కొరకు వివిధ రంగాలలో (ఐటి, ఎడ్యుకేషన్, హెల్త్, అకౌంటింగ్, కన్స్ట్రక్షన్, వెటర్నరీ %�`% డైరీ, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యుటీషియన్, హార్టీకల్చర్, టూరిజం %�`% హాస్పిటాలిటీ, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్, సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్) వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థలను (ట్రైనింగ్ పార్ట్ నర్లు)గా నియమించుటకు గాను గవర్నమెంట్ , ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థలనుండి తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లామైనారిటీస్ సంక్షేమశాఖ అధికారి బి. రవీందర్ తెలిపారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ, టాస్క్ / మెప్మా (వీఈ/ తో గుర్తింపు/అనుసంధానము అయి ఉండాలని, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ తో గుర్తింపు పొంది ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను శ్రీయుత %ఎజ �`% మేనేజింగ్ డైరెక్టర్, %�u+వీఖీజ, ఎఝు౧ ాటటఱషెవ, 5 టశ్రీశీశీతీ, ఝుయ ఎశీబంవ, ఞఓఓఝు౧ మీఖఅఓఱశ్రీ, చీఝుఎజూఝశ్రీశ్రీఎ, ౧ఎ౧వతీఝుఝు౧% కార్యాలయములో అక్టోబర్ 4వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు %×ఱూజ జూవీూాజుశ% లోని %ణవీపొా ాఖీఖీ×జజు =ూావీ చీూ ఖీ%-25 లో సంప్రదించాలన్నారు.

# ధర్మపురిలో గుబాళించిన భక్తి భావ పరిమళాలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

ధర్మపురి క్షేత్రంలో భక్తి భావ పరిమళాలు గుబాళించాయి. భారతీయ మహోన్నత విభవానికి ఆధారభూతమై, ప్రాచీన వైదిక సంస్కృతికి శతాబ్దాలుగా సాక్షీభూతంగా ఉన్న ధార్మిక క్షేత్రంలో, ఎనిమిది రోజుల పాటు సంస్కృ తాంధ్ర పండితులు, పౌరాణికులు పాలెపు భరత్ శర్మ క్షేత్ర సనాతన సంప్రదాయ రీతిలో నిర్వహించిన, కొనసాగించిన భాగవత పురాణ సప్తాహ కార్యక్రమాలు భక్తి భావ పరిమళాలను వెదజల్లాయి. శ్రీరామలింగేశ్వరాలయంలో స్థానిక శ్రీ శారదా మహిళా మండలి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సంయుక్తంగా నిర్వహించిన ఆధ్యాత్మిక భాగవత పౌరాణిక ప్రవచనాలు భక్తితత్పరులను రంజింప జేశాయి. వ్యాస, వాల్మీక, కాళిదాస, కాణాద, పైల, జైమిని, పరాశర, ఆపస్తంభాది మునులు, రుషులు, యోగులు, కర్మిష్ఠులు, పరివ్రాజకుల, ఆధ్యాత్మికుల వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేవతా పూజలతో, ఆధ్యాత్మిక, ఆదిభౌతిక కార్యక్రమాలను, అక్షయ నిధులైన పురాణ ప్రవచానాలను శతాబ్దాలుగా పరిరక్షిస్తున్న క్షేత్ర రాజంలో నైమిశారణ్యంలో సూత మహర్షి, శౌనకాది మహా మునులకు వివరించిన సనాతన పురాణ ప్రవచన సాంప్రదాయం వేల సంవత్సరాల నుండే ఆచరణలో ఉంది. శతాబ్దాలుగా లబ్ధ ప్రతిష్ఠులైన, క్షేత్రానికి చెందిన పౌరాణికులు పురాణ ప్రవచన సాంప్రదాయ వారసత్వ పరిరక్షణకై నడుం బిగించి, అంకిత భావంతో, లాభాపేక్ష లేని నిస్వార్థ కృషి సల్పుతూ, రాష్ట్రం లోని వివిధ ప్రదేశాలలలో ప్రవచనాలను నిర్వహిస్తునే ఉన్నారు. ప్రధానంగా స్థానికులు, పురాణ ప్రవచనాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తూ క్షేత్ర సనాతన సంప్రదాయ వారసత్వాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.



ఆ ప్రాచీన సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, సహస్రాబ్దాల చారిత్రిక నేపథ్యం సంతరించుకున్న ధర్మపురి క్షేత్రంలో ఏటా భాద్రపద మాసం పూర్వ పక్షంలో నిర్వహిస్తున్న క్రమంలో భాగవత సప్తాహ ప్రవచన కార్యక్రమాలను శ్రీశారదా మహిళా మండలి, దేవస్థానం సౌజన్యంలో భరత్ శర్మ స్వస్థలమైన ధర్మపురి క్షేత్రంలో ప్రప్రథమంగా నిర్వహించగా అధిక సంఖ్యాకులైన భక్తులు భాగస్వాములైనారు. ఉదయం మద్యాహ్నం రెండు పూటలా ప్రవచించిన భాగవత అంతర్గత కథలు, విశేషాలు, వ్యాఖ్యానాలు, అమూల్య అభిభాషణాలు వీనులకు పసందుగా, కనువిందుగా సాగింప జేసిన తీరు ఆబాల గోపాలానికి అలౌకిక ఆనందాన్ని కలిగించింది. ధర్మపురి క్షేత్రంలో భాగవత ప్రవచన పునర్వైభవానికి తమ సర్వస్వం ధారవోసి, సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న పౌరాణికుని ప్రతిభకు పట్టం కట్టి, క్షేత్ర ఆత్మీయునిగా ఎంచి, నిర్వహణకు భక్తులు నడుం బిగించడం, భాగవతోత్తముని కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా సత్కరించడం క్షేత్ర సనాతన సాంప్రదాచారణాసక్తుల ప్రశంసా పాత్రమైంది. హృదయ రంజకంగా చేసిన ప్రవచనాలు, కథాకథనాలు, రసజ్ఞులైన శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. ప్రత్యేకించి క్షేత్ర ప్రతిష్ఠను ఇనుమడింప జేయడంతో పాటు భక్తి రసజ్ఞులైన క్షేత్ర వాసుల వీనులను సుసంపన్నం గావించాయి.



భాగవత పురాణ ప్రవచన పరిసమాప్తి:

ధర్మపురి క్షేత్రంలో స్థానిక సనాతన సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ పురాణ ప్రవచన కార్యక్రమాలు బుధ వారం ఘనంగా ముగిసాయి. పౌరాణికులు పాలెపు భరత్ శర్మ చేసిన శ్రీమద్భాగవత సప్తాహం పురాణ ప్రవచనాలకు ముగింపు పలికారు. స్థానిక శ్రీశారదా మహిళా మండలి, దేవస్థానం సంయుక్త నిర్వహణలో శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో, నిర్వహించిన కార్యక్రమంలో చివరి రోజు రుక్మిణీ కళ్యాణయుక్త భాగవతాంతర్గత దశమ, ఏకాదశ, ద్వాదశ స్కందముల అంశాలను ఆమూలాగ్రంగా శ్రవణానంద భరితంగా చేసిన ప్రవచనాలు ఆబాల గోపాలాన్ని అలరించాయి. దేవస్థాన వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ రుక్మిణీ శ్రీకృష్ణుల కళ్యాణం జరిపించారు.

అంతకు ముందు పురాణ ప్రవచకులైన భరత్ శర్మను పట్టణంలో ఊరేగించి, పురాణ శ్రవణం చేసిన భక్తులు ఘనంగా సత్కరించగా, కాకర్ల సుందరి నర్సయ్య సౌజన్యంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

పౌరాణికునికి సన్మానం:

దేవస్థానం పక్షాన బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ దంపతులకు శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అందించి సన్మానించారు. దేవస్థానం దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ ,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, ఉప ప్రదాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. బ్రాహ్మణ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రామయ్య, గిరిధర్, మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు మధ్వాచారి విజయలక్ష్మి, రాజేశ్వరి, రమాదేవి, శోభ, పద్మ తదితర నిర్వాహకులు వేరువేరుగా, ఉచిత రీతిన సత్కరించారు. భక్తులు దక్షిణ తాంబూలాలు, వస్త్రాలు పౌరాణికులకు సమర్పించుకుని సన్మానించి ఆశీస్సులు పొందారు.



## మల్లాపూర్ తహసిల్ కార్యాలయం ఆకస్మిక తనఖి చేసిన జిల్లా కలెక్టర్

మల్లాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

మల్లాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించిన, రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలు దరఖాస్తులను పరిశీలించారు. ఎమ్మార్వో ఆఫీస్ కి వచ్చే అన్ని ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులుఅందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ చేయించాలని తెలిపారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ ,ఎమ్మార్వో వీర్ సింగ్, మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

### క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

జగిత్యాల సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):



ఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గడిచిన 11 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. గణేష్ ఉత్సవాల ను భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ వారికి సహకరించిన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ, అధికారులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జనం విజయవంతంగా, ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ గాంధీ పై బీజేపీ, శివసేన వ్యాఖ్యలకు నిరసంగా ధర్నా

హైదారాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):




బీజేపీ మరియు శివసేన నాయకులు రాహుల్ గాంధీ గారి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసన గా గాంధీ భవన్ ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి. రవిచంద్ర మాట్లాడుతూ.... దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన దగ్గరి నుండి రాహుల్ గాంధీ కుటుంబంపై బీజేపీ ప్రభుత్వం అనేక రకాలుగా వారిని అవమన పరుస్తు వస్తుంది దేశం కోసం దర్మం కోసం ఇందిరా గాంధీ మరియు రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరియు త్యాగాలు మరిచి మాట్లాడడం అనేది విడ్డురంగా ఉంది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అటువంటి చరిత్ర వారిది అటువంటి వారి గురుంచి ఈ రకంగా మాట్లాడుతూ.... ఉంటే దేశ ప్రధాన మంత్రి మరియు హెూమంత్రి అమితాషా ఏ మాత్రం మాట్లాడకపోవడం విడ్డురంగా ఉంది. బీజేపీ ప్రభుత్వ%శీ% మరియు నాయకులు చేసే ప్రసంగాల వళ్ళ దేశం లో శాంతి భద్రతలకు ఆటంకం కల్గించే విదంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు ఇలానేవుంటే రానున్న రోజుల్లో బీజేపీ నాయకులను రోడ్ల పైన తిరగనీయమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వైభవోపేతంగా మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి నూతన కార్యవర్గ ఎన్నిక మరియు ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజా మంటలు)

మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి సర్వ సభ్య సమావేశము గోల్నాక సాయిబాబా మందిరము వేదికగా జరిగింది.

సర్వ సభ్య సమావేశము లో నూతన కార్యవర్గమును ఎన్నికల అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తదుపరి ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది.

అధ్యక్షులు గా బ్రహ్మ శ్రీ మహాదేవభట్ల లక్ష్మణప్రసాద్ శర్మ , ప్రధాన కార్యదర్శి గా బ్రహ్మ శ్రీ యలమంచి రామకృష్ణ శర్మ , కోశాధికారి గా బ్రహ్మ శ్రీ మధునూరి మహాదేవ శర్మ , బ్రహ్మ శ్రీ సిరిసిల్ల రామశర్మ గారు కన్వీనర్ గా మరియు యలమంచి చంద్రశేఖర శర్మ కార్యనిర్వాహక కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బ్రహ్మ శ్రీ మహాదేవభట్ల లక్షణప్రసాద్ శర్మ మాట్లాడుతూ ఈ మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి మొట్టమొదలు శ్రీ శారదా చంద్రమౌళీశ్వర రుద్ర సేవా పరిషత్ గా ఉండేది అని ఆ తరువాత బ్రాహ్మణ సమాజానికి అన్ని రకాలుగా సహాయాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి గా నామకరణం చేసి గత18సంవత్సరాలుగా బ్రాహ్మణ సమాజానికి అనేక కోణాలో అర్హులైన బ్రాహ్మణ కుటుంబాలకు తమ వంతు సేవలందిస్తూ ముందుకు వెళ్తున్నామని, అదే విధంగా ప్రతీ సంవత్సరం భగత్ క్షేత్రలో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు ద్వాదశ జ్యోతిర్లింగాలు మరియు నేపాల్ లోని పశుపతి నాథ్ అలాగే అష్టాదశ శక్తి పీఠాలో ఆరు క్షేత్రాలలో దాదాపు మూడువందల మంది బ్రాహ్మణులచే శత రుద్ర సహిత శత చండీ యాగాలు విజయవంతంగా నిర్వహించిన ఘనత మా సంస్థ కు దక్కిందని పేర్కొన్నారు. వచ్చే విశ్వావసు నామ సంవత్సరం లో వార్షికోత్సవం జరిగే క్షేత్ర వివరాలను త్వరలోనే నిర్ణయించి ప్రకటిస్తామని తెలిపారు. మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యుల వివరాలు

అద్యక్షులు
బ్రహ్మ శ్రీ. మహాదేవభట్ల లక్షణప్రసాద్ శర్మ
ప్రధాన కార్యదర్శి
బ్రహ్మ శ్రీ. యులమంచి రామకృష్ణ శర్మ
కోశాధికారిజి
బ్రహ్మ శ్రీ. మదునూరి మహదేవ శర్మ
కన్వీనర్
బ్రహ్మ శ్రీ. సిరిసిల్ల రాంప్రసాద్ శర్మ
కార్యనిర్వాహక కార్యదర్శిలి
బ్రహ్మ శ్రీ యలమంచి చంద్రశేఖర శర్మ
ఉపాధ్యక్షులు
1. బ్రహ్మ శ్రీ దామెరత సత్యనారాయణ శర్మ
2. బ్రహ్మ శ్రీ ఘణపురం రాంప్రసాద్ శర్మ
3. బ్రహ్మ శ్రీ వడ్డిచర్ల విష్ణు మూర్తి శర్మ
4. శ్రీమతి చలివేంద్రి భవాని

సంయుక్త కార్యదర్శులు
1. బ్రహ్మ శ్రీ జోషి సత్యనారాయణ
2. శ్రీమతి కశోజ్జుల త్రివేణి
3. బ్రహ్మ శ్రీ రాజనాల వేంకటేశ్వర శర్మ
4. శ్రీమతి నెమ్మాని స్వప్న
వైదిక కార్యదర్శులు
1. బ్రహ్మ శ్రీ కొడకండ్ల రాధాకృష్ణ శర్మ
2. బ్రహ్మ శ్రీ కూచి వంశీ కృష్ణ శర్మ
కార్యనిర్వాహక సభ్యుల బృందము
1. బ్రహ్మ శ్రీ గోళ్ళ గోవర్ధన శర్మ (సహ కోశాధికారి గా ప్రత్యేక భాధ్యత)











2. బ్రహ్మ శ్రీ దోమడాల విశ్వనాధ రావు
3. బ్రహ్మ శ్రీ భాస్కరాయని విజయ్ కుమార్ శర్మ
4. బ్రహ్మ శ్రీ రామొజ్జుల విజయకుమార్ శర్మ
5. బ్రహ్మ శ్రీ వితాల మురళీ ధర శర్మ
6. బ్రహ్మ శ్రీ జోషీ రమేశ్
7. బ్రహ్మ శ్రీ నిమ్మరాజు చంద్రశేఖర శర్మ
,గౌరవ సలహా దారులులి
1. బ్రహ్మ శ్రీ శ్రీ దోర్భల కృష్ణమూర్తి శర్మ
2. బ్రహ్మ శ్రీ నెమ్మాని విష్ణుమూర్తి శర్మ
3. బ్రహ్మ శ్రీ యలమంచి విఠలేశ్వర శర్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ప్రజలంతా కులభేదం లేకుండా సమరసతా భావంతో జీవించాలి

**ఆధ్యాత్మిక వాతావరణంలో కొండగట్టు గిరి ప్రదక్షిణ**

**గిరి ప్రదక్షిణ చేస్తున్న 'ఒక కుక్క'**

**సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ**

కొండగట్టు సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):



ప్రజలంతా కుల భేదాలు లేకుండా సమరసతాభావంతో జీవించాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చిలుకూరు బాలాజీ శివార్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో సాగిన18వ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలందరూ కుల భేదం లేకుండా సమరసత భావం తో జీవిం చాలన్నారు. కుటుంబాలలో మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించే ప్రయత్నం తలిదండ్రులు చేయాలన్నారు. అడవులను పరిరక్షిస్తూ మొక్కలు పెంచుతూ,ప్లాస్టిక్ రహిత వాతావరణం నిర్మాణం చేయాలని కోరారు. దేశభక్తి,దైవ భక్తిని పెంచుకుని సమాజ హితం కోసం పనిచేయాలని, మాతృభాషని రక్షించు కుంటూ, దేవాలయాల కేంద్రంగా భజన,సామూహిక భోజనం, ఇతిహాసాలను తెలిపే సత్సంగ ప్రవచనాలు జరగాలన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ 15 కిలోమీటర్ల కొండగట్టు గిరి ప్రదక్షిణ లో సుమారు 75 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ గిరి ప్రదక్షిణ లో ఒక కుక్క కూడా భక్తులతో పాటు 15 కిలోమీటర్లు నడవటం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇది భగవంతుని కృపా విశేషంగా భక్తులు చెప్పుకున్నారు. ఈ కుక్క గత నాలుగు ఐదు సార్లుగా పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ చేస్తున్నట్లు భక్తులు తెలిపారు.



లండన్ లో ఉన్న స్టూడెంట్ రుచిత

# గణేశుడి లడ్డుని దక్కించుకున్న లండన్ లోని తెలుగమ్మాయి

## రూ. 80 వేలకు లడ్డు కైవసం

సికింద్రాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

పార్శీగుట్ట లోని ఎంసీహెచ్ కాలనీలో నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలంపాటలో లండన్ లో చదువుతున్న తెలుగమ్మాయి లడ్డును దక్కించుకుంది. వివరాలు ఇవి.... పద్మారావునగర్ కు చెందిన రాగిరి శ్రీనివాస్ గౌడ్, కృష్ణవేణి దంపతుల కూతురు రుచిత గౌడ్ లండన్ వెళ్ళి ఉన్నత చదువులు చదువుతోంది. తాను పుట్టి పెరిగిన పార్శీగుట్ట ఎంసీహెచ్ కాలనీలోని గణపతి ఉత్సవ వేడుకల్లో లడ్డును వేలం వేస్తున్నారని తెలుసుకున్న రుచిత గౌడ్ తనపేర వేలం పాటలో పాల్గొనాలని తన సోదరుడు అభినవ్ గౌడ్ కు ఫోన్ చేసి చెప్పింది. రూ.10 వేల నుంచి ప్రారంభమైన వేలంపాట చివరికి రూ 80 వేలకు హెచ్చుపాట పాడిన రుచితకు స్వామివారి లడ్డు దక్కింది. నిర్వాహకులు స్వామివారి లడ్డును ఆమె సోదరుడు అభినవ్ గౌడ్ కు అందచేశారు. ఈసందర్భంగా రుచిత గౌడ్ ఫోన్ లో మాట్లాడుతూ.... లడ్డు వేలంపాట డబ్బుతో కాలనీలో కొన్ని పనులు చేపడతారని తెలుసుకున్నానని, తాను పుట్టి పెరిగిన కాలనీకి తోడ్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో అటు సేవ, ఇటు భక్తితో లడ్డు వేలం పాటలో పాల్గొన్నానని పేర్కొంది. గణేశుడి లడ్డు దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు.



వేలంపాట అనంతరం రుచిత సోదరుడికి లడ్డును ఇస్తున్న ఆర్గనైజర్లు

# రామన్నపేట ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆస్పత్రిగా నిర్మాణం చేయాలి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

రామన్నపేట ఏరియా ఆసుపత్రిని 100 పడకల నిర్మాణం చేయాలని కోరుతూ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో రామన్నపేట కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా రామన్నపేట ఏరియా ఆసుపత్రి 100 పడకలకు పెంచాలని వైద్యులను నియమించాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి, వెంటనే వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ తో చరవానిలో మాట్లాడి అందుకు అవసరమైన నివేదిక అందజేయాలని ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నిక ఓట్ల కోసం ఆర్భాటంగా ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేశారని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే శంకుస్థాపనలు తప్ప ఎలాంటి నిధులు మంజూరు కాలేదని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఎలక్షన్స్ ఓట్ల కోసమే రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల. వెంకట్ రాజారెడ్డి, గోదాసు పృథ్విరాజ్, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెహన్, ఎండి, అక్రమ్, నోముల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన సరళిని పరిశీలించిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

గణేష్ నిమజ్జనం వేడుకలను పురస్కరించుకుని బుధవారం ఉదయం జగిత్యాల పట్టణంలో జరుగుతున్న నిమజ్జన వేడుకలను ఆర్డీవో, మధు సుధను కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జగిత్యాల చింతకుంట చేరువును పరిశీలించిరు. జగిత్యాల లో నిమజ్జన జరుగుతున్న విగ్రహాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగతా విగ్రహాలు కూడా త్వరిగతన నిమజ్జనాలు ముగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు , శ్రీనివాస్,మున్సిపల్, కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులపై చర్యల కోసం కేంద్ర మంత్రికి వినతి

**జమ్మికుంట పెసరబండ భూ ఆక్రమను కాపాడండి**

**కబ్జాదారుడికి సహకరిస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలి**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్బర్, సోషల్ ఆక్టివిస్ట్ మహేందర్ వినతి**

జమ్మికుంట సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పెసర బండగా పేరుగాంచిన ప్రభుత్వ 22 గుంటల భూమిని జమ్మికుంటకు చెందిన ఎన్నారై ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించాడని అట్టి భూమి ప్రభుత్వ అని దానిని పరిరక్షించాలని కోరుతూ ఆరు రోజులుగా నిరాహార దీక్షలు చేసినప్పటికీ అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదు. పైగా కబ్జాదారులకే సహకరిస్తూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కోరుతూ బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్బర్ బాషా, సోషల్ యాక్టివిస్ట్ మహేంద్ర నాథ్ గౌడ్ అధికారులపై చర్యల కోసం వినతిపత్రం సమర్పించారు. భూ కబ్జాదారుడిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడి అవసరమైతే బీద ప్రజలకు పంపిణీ చేయాలని వారు కోరారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలను వారి నివాసంలో మర్యాదగా పూర్వకంగా కలసిన మల్లాపూర్ మండల్ మొగిలిపేట వాసి అయిన కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాజన్నకు సన్మానం

వేలేరు సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రం లోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడుగా పనిచేస్తున్న గౌరిశెట్టి రాజన్నకు సెప్టెంబర్ 5, 2024 న రాష్ట్రస్థాయి ఉత్తమఉపాధ్యాయ అవార్డు పొందిన సంధర్భంగా బుధవారం గ్రామమాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్, సబర్మతిపాఠశాల కరస్పాండెంట్ గొట్టిముక్కుల సురేశ్ కుమార్ మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ.... గౌరిశెట్టి రాజన్న వేలేరు జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివి ఉన్నత చదువులు చదువడమే కాకుండా తన కుమారులను కూడా ఇదే పాఠశాలలో చదివించి ఉపాధ్యాయ వృత్తిలో చేరి 37 సంత్సరాలుగా వివిధ ప్రదేశాలలో సేవలు అందించి గత సంవత్సరం క్రితం ఇదే పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడుగా బదిలీపై వచ్చి గ్రామంలోని పేదవిద్యార్థులకు సహాయసహకారాలు అందించిన గౌరిశెట్టి రాజన్న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు స్వీకరించడమే కాకుండా రాష్ట్ర స్థాయి ఉత్తమపాధ్యాయ అవార్డును స్వీకరించడము సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ పాఠశాలలో మౌళికవసతల అభివృద్ధికి నా వంతుగా సహాయ సహాకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యకక్రమంలో బైరి శ్రీనివాస్, కూరపాటి అశోక్, పులుగు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాల జిల్లా కేంద్రం, అంగడి బజారు లోని యువ భారత్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో ప్రత్యేకంగా శాతవాహన యు.పి.ఎస్. వారు 'గణపతి శావ' తయారు చేసి నిమజ్జనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాల్గొన్న "శాతవాహన యు.పి.ఎస్., జగిత్యాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్ళు రజని, లిఖిత, తరుణి, లహరి, పోషకులు..













## జోరుగా ఇసుక రవాణా దందా

వేలేరు సెప్టెంబర్ 18 (ప్రజామంటలు):

వేలేరు మండల కేంద్రంలో పట్టపగలు జోరుగా ఇసుక రవాణా దందా జరుగుతున్న అధికారులు పట్టించుకుంటలేరని మండలంలో జోరుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. వేరే మండలాల నుంచి తీసుకువచ్చి మండల కేంద్రంలో డంపుగా ఏర్పాటు చేసి ఇసుక విక్రయిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.



DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com